11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 34 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శనివారం 11 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :34 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SAT 11 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2047 నాటికి ఏపీ నంబర్ 1 రాష్ట్రం అవుతుంది

## నెల్లూరులో విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం



- రాష్ట్ర ప్రగతికి ఇవే కీలకం నెల్లూరు జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు
- పోర్టులు, ఎయిర్‌పోర్టులతో జిల్లాకు మహర్దశ అన్న చంద్రబాబు
- పర్యావరణ హిత ఇథనాల్ ప్లాంట్, గో సంరక్షణకు ప్రశంసలు
- త్వరలో దగదర్తి విమానాశ్రయం, బీపీసీఎల్ రిఫైనరీ



పెన్ పవర్ డెస్క్:పోర్టులు, విమానాశ్రయాల ఏర్పాటుతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, ఈ ప్రగతిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి... పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి... పర్యావరణం బాగుండాలి**

"ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది.

వివరాలు 2లో..

## బిడ్డా.. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించొద్దు

### భారత్ గడ్డ నుంచి పాక్‌కు తాలిబన్ మంత్రి వార్నింగ్

- భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామన్న తాలిబన్లు
- తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు
- తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం

వివరాలు 2లో..



## విశాఖ ఇక మినీ ముంబై...

### ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

- రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!
- విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
- గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం
- అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

**విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం

వివరాలు 2లో..

## ఎస్ఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్...

### మచిలీపట్నంలో ఉద్రిక్తత

- వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను అరెస్ట్ చేసిన పోలీసులు
- మాట్లాడదామని పిలిపించి అరెస్ట్ చేశారంటూ నాని మండిపాటు
- మెడికల్ కాలేజీ ధర్నా కేసులో కార్యకర్తలను వేధిస్తున్నారని ఆరోపణ
- సుబ్బన్న అరెస్ట్‌పై పోలీసులను గట్టిగా నిలదీసిన మాజీ మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఓ వైసీపీ నేత అరెస్టు వ్యవహారం మచిలీ పట్నంలో రాజకీయ దుమారం రేపింది. తమ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని వేధి,స్తున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని స్థానిక ఎస్ఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో

వివరాలు 2లో..

## పిల్లలను దీపావళి పండుగ జరుపుకోనివ్వండి: సుప్రీంకోర్టుకు ఢిల్లీ-ఎన్సీఆర్ రాష్ట్రాలు

- పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండుగ జరుపుకోనివ్వాలని విజ్ఞప్తి
- రాత్రి 8 నుంచి 10 గంటల వరకు బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని విజ్ఞప్తి
- సుప్రీంకోర్టును కోరిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:కాలుష్య రహిత బాణసంచాతో పిల్లలు దీపావళి పండుగ జరుపుకోవడానికి అనుమతించాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పిల్లలు దీపావళి రోజున బాణసంచా కాల్చడానికి

## ఏపీ ఎఫ్ డి సి జామాయిల్ దందా విస్తరణ





**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,అక్టోబర్ 10** ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఏలూరు డివిజన్ జంగారెడ్డిగూడెం సర్కిల్ జీలుగుమిల్లి ప్లాంటేషన్ పరిధిలో లో జామాయిల్ దందా విస్తరణ ఎక్కువగా కనిపిస్తోంది. ఏ ప్లాంటేషన్లో చూసిన గాని జామాయిల్ బాదులు నరికి వేసుకొని పోయి మో డులు దర్శనమిస్తున్నాయి. బాజులు తీసుకుపోయి నరికి వేసుకొని పై చివరలు వదిలివేసి వెళుతున్నారు. 2009 ,2013 బీట్ -2 జామాయిల్ ప్లాంటేషన్లో ఎక్కువగా అక్రమ రవాణా సాగుతోంది. పొగాకు సీజన్ కావడంతో నూతన బేరన్లు కట్టుకునే వారికి జామాయిల్ బా జులు ఎంతో ముఖ్యం. ఇదే అదునుగా భావించి కొంతమంది అక్రమార్కులు నిత్యం అక్రమ బాజులు కలపను తరలించకపోతున్నారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు, జీలుగుమిల్లి మండలం పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్లాంటేషన్లలో జామాయిల్ అక్రమ రవాణా అవుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. జామాయిల్ అక్రమ తరలింపు పై సంబంధిత శాఖ అధికారుల పైన విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం రేంజ్ అధికారి ఎం వసంతకుమారిని వివరణ కోరగా జామాయిల్ అక్రమ రవాణాపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డొనాల్డ్ ట్రంప్‌కి దక్కని నోబెల్ శాంతి బహుమతి

- ట్రంప్‌కు దక్కని నోబెల్ శాంతి బహుమతి... నోబెల్ కమిటీ ఏం చెప్పిందంటే..!
- వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు పురస్కారం
- యుద్ధాలు ఆపానంటూ ట్రంప్ చేసిన ప్రచారానికి దక్కని గుర్తింపు
- ప్రచారాలు కాదు, చిత్తశుద్ధే ముఖ్యమన్న నోబెల్ కమిటీ

వివరాలు 2లో..



## టెక్ ప్రపంచంలోకి రిషి సునాక్... మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియామకం

- మైక్రోసాఫ్ట్ తో పాటు ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్‌లోనూ చేరిన రిషి సునాక్
- రెండు కంపెనీల్లోనూ సీనియర్ సలహాదారుగా నియామకం
- ఈ పదవుల ద్వారా వచ్చే ఆదాయం మొత్తం ఛారిటీకేనని ప్రకటన
- ప్రపంచ వ్యూహాలు, ఆర్థిక అంశాలపై సలహాలు అందించనున్న సునాక్
- రెండేళ్లపాటు బ్రిటన్ ప్రభుత్వాన్ని లాబీయింగ్ చేయకుండా ఆంక్షలు
- ప్రస్తుతం బ్రిటన్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్న మాజీ ప్రధాని



పెన్ పవర్ డెస్క్: బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సు నాక్ తన రాజకీయ జీవితం తర్వాత కార్పొరేట్ ప్రపం చంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ ఆంత్రోపిక్‌లలో

వివరాలు 2లో..

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...

### పాత విధానంలోనే కొనసాగించాలి



- ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల
- ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారని విమర్శలు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వైసీపికి కొత్త వ్యూహకర్తలు

2024 ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత, జగన్ ఇప్పుడు పూర్తిగా కొత్త దిశలో ఆలోచిస్తూ, పార్టీ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ, ప్రజల మధ్య తిరిగివిశ్వాసం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దిశగా ఆయన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. తాజా సమాచారం ప్రకారం, జగన్ తన పార్టీకి కొత్త వ్యూహకర్తనునియమించే నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఐ-ప్యాక్ బృందంలో ప్రశాంత్ కిశోర్ తో కలిసి పనిచేసిన ఒక అనుభవజ్ఞుడు ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీకి కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్నాడు. ఈ ఒప్పందం2029 ఎన్నికల వరకు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. 2019లో ప్రశాంత్ కిశోర్ సూచనలతో భారీ విజయం సాధించిన జగన్, ఇప్పుడు అదే అనుభవాన్ని మరో వ్యూహకర్త ద్వారా వినియోగించుకోవాలనిభావిస్తున్నారు. జగన్ దృష్టి ఇప్పుడు పూర్తిగా పార్టీ కేడర్ బలోపేతంపైనే ఉంది. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలతో ప్రత్యక్షంగా కలుసుకోవడం, నాయకుల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యంఇస్తున్నారు. ఈ కొత్త వ్యూహం కింద, ఆయన త్వరలో ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలముందు ఎండగట్టే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీపీపీవిధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై జగన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇదే సమయంలో అధికార

కూటమి కూడా తన వ్యూహాలను మరింత బలంగా మలుచుకుంటోంది. ప్రశాంత్ కిశోర్, రాబిన్ శర్మ వంటి వ్యూహకర్తలు టీడీపీ%-%జనసేన%-%బీజేపీ కూటమికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. దీంతో జగన్ కొత్తవ్యూహకర్త, కూటమి వ్యూహకర్తల మధ్య ఆలోచనా పోరు ఆసక్తికరంగా మారనుంది. ఈ చర్యలన్నీ 2029 సార్వత్రిక ఎన్నికల దిశగా జగన్ తీసుకుంటున్న సన్నాహక క్రమంలో భాగంగా కనిపిస్తున్నాయి. పార్టీ పునరుత్థానం కోసం తీసుకుంటున్న ఈ వ్యూహాత్మక అడుగులు విజయవంతమైతే, రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకోవచ్చు. ప్రజల్లో తిరిగి పట్టు సాధించడం, వైఎస్ఆర్‌సీపీకి నూతన ఉత్సాహాన్నినింపడం జగన్ ప్రధాన లక్ష్యం. రాబోయే నెలల్లో ఆయన నిర్ణయాలు, కొత్త వ్యూహకర్త సూచనలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. మరో వైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్‌సేవలందిస్తోంది. రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఈ బృందం వైసీపీకి ఎన్నికల వ్యూహాన్ని.. రాజకీయ సలహాలను అందిస్తూ వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. దానివెనుక ఐప్యాక్ టీం ఫెయిల్యూర్ ఉన్నట్లు సొంత పార్టీ నేతలే ఆరోపణలు చేశారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఐప్యాక్ టీం కు గుడ్ బై చెబుతారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పటికీ ఐ ప్యాక్ టీం సేవలే కొనసాగిస్తూవస్తున్నారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఐప్యాక్ బృందం నాయకత్వం మారనున్నట్లు ప్రచారం సాగుతోంది. రిషి రాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ ప్రధాన సన్నిహితుడు రానున్నట్లు టాక్‌నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రశాంత్ కిషోర్ కు విడదీయరాని బంధం. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ముంగిట వరకు వచ్చి ఆగిపోయింది. 67 సీట్లతో సరిపెట్టుకుంది. ఈ తరుణంలోజగన్మోహన్ రెడ్డి ఎన్నికల వ్యూహకర్త కోసం అన్వేషించారు. ఎన్నికల వ్యూహంలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్ ను వ్యూహకర్తగా పెట్టుకున్నారు. 2018లో పాదయాత్ర సమయంలోనే పార్టీ శ్రేణులకు స్వయంగా పరిచయంచేశారు ప్రశాంత్ కిషోర్ ను జగన్మోహన్ రెడ్డి. అది మొదలు 2019 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు వారి జర్నీ కొనసాగింది. కానీ అకస్మాత్తుగా ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయవేత్తగామారిపోయారు ప్రశాంత్ కిషోర్. అయినా సరే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి గౌరవ సలహాలు, సూచనలు అందించారు ప్రశాంత్ కిషోర్. ప్రస్తుతం బీహార్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు ప్రశాంత్ కిషోర్. మొన్న ఆమధ్యన మంత్రి నారా లోకేష్ ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రశాంత్ కిషోర్ తో చర్చించారు. పలు అంశాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఇబ్బందుల్లో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లోప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయిస్తే.. తాను రాజకీయాల్లో బిజీగా ఉన్నానని.. తరువాత చూద్దామంటూ దాటవేత ధోరణి చూపించినట్లు తెలుస్తోంది. అయితే రుషిరాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ వేరే వ్యక్తి పేరునుసూచించినట్లు సమాచారం. త్వరలో ఆయన ఐప్యాక్ బృందానికి సారథ్యం వహిస్తారని కూడా ప్రచారం నడుస్తోంది. దీనిపై త్వరలో క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# 2047 నాటికి ఏపీ నంబర్ 1 రాష్ట్రం అవుతుంది

- మొదటి పేజి తరువాయి

దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతుంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. 'పవర్ ఆఫ్ బుల్' అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం" అని చంద్రబాబు వివరించారు.

**భవిష్యత్తులో భారీ పెట్టుబడులు**

"విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది" అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు.

దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు. ఇంతకాలం విజయవంతంగా నడుస్తున్న ట్రస్ట్ విధానాన్ని పక్కనపెట్టి, ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ బీమాకు అనుసంధానించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కోరారు. ఆసుపత్రులకు ఉన్న రూ.2700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# విశాఖ ఇక మినీ ముంబై...

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**అమరావతి నిర్మాణ పనులకు వేగం**

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# బిడ్డా.. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించొద్దు

- మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచి పెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై నుంచి పూర్తిగా ఏరివేశాం. ప్రస్తుతం దేశంలో ఒక్క ఉగ్రవాది కూడా లేడు. అంగుళం భూమి కూడా వారి ఆధీనంలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి, "శాంతి కోసం మేం చేసినట్లుగానే ఇతర దేశాలు కూడా ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. కాబూల్ పేలుళ్ల గురించి మాట్లాడుతూ... "ఇలాంటి చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చలకు మేం సిద్ధంగా ఉన్నాం. వాళ్ల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోవాలి. 40 ఏళ్ల తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంది. దీనితో ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించాలని ఎవరూ ప్రయత్నించవద్దని, అలా చేయాలనుకుంటే సోవియట్ యూనియన్, అమెరికా, నాటోలను అడిగి తెలుసుకోవాలని గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, భారత్‌తో సంబంధాలపై ముత్తాఖీ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘనిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని జైశంకర్ హామీ ఇచ్చారని తెలిపారు. భూకంపం సంభవించినప్పుడు మొదటగా స్పందించి ఆదుకున్నది భారతేనని గుర్తుచేసుకున్నారు. పరస్పర గౌరవం, వాణిజ్యం ఆధారంగా భారత్‌తో బలమైన స్నేహాన్ని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్... మచిలీపట్నంలో ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

పోలీస్ స్టేషన్ వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే, వైసీపీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అయితే, మాట్లాడదాం రమ్మని పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన తర్వాత, ఎలాంటి సమాచారం లేకుండా అదుపులోకి తీసుకున్నారంటూ పేర్ని నాని తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆయన పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, సుబ్బన్న అరెస్టుకు గల కారణాలపై ఎస్ఐను నిలదీశారు. మెడికల్ కాలేజీ వద్ద జరిగిన ఓ ధర్నా కేసుకు సంబంధించి ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే కేసులో

పలువురు వైసీపీ కార్యకర్తలను రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. ఒక పద్ధతి ప్రకారం తమ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తల అరెస్టులు, వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం.

# పిల్లలను దీపావళి పండుగ జరుపుకోనివ్వండి: సుప్రీంకోర్టుకు ఢిల్లీ-ఎన్సీఆర్ రాష్ట్రాలు

- మొదటి పేజి తరువాయి

ఎదురు చూస్తుంటారని తెలిపాయి. అయితే పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండుగ చేసుకోనివ్వాలని రాష్ట్రాలు కోరాయి. ఈ మేరకు ఎన్సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్ రాష్ట్రాలు - ఢిల్లీతో పాటు హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని రాజధాని (ప్రాంత జిల్లాలు) రాష్ట్రాల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు.

ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 3న తీర్పు వెలువరించింది. అయితే దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 గంటల వరకు పర్యావరణ హిత బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని కోరారు.

కొన్ని షరతులతో ఎన్సీఆర్ పరిధిలో బాణసంచా ఉపయోగాన్ని అనుమతించవచ్చని కోర్టును కోరారు. జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణ హిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా కోరారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, ఢిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని అన్నారు. వ్యాపారులు కూడా అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించేలా చూడాలని అన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

# టెక్ ప్రపంచంలోకి రిషి సునాక్... మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియామకం

- మొదటి పేజి తరువాయి

సీనియర్ సలహాదారుగా చేరినట్లు ప్రకటించారు. గత జులైలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్న సునాక్, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్నారు. ఈ కొత్త బాధ్యతల గురించి రిషి సునాక్ తన లింక్డ్ఇన్ పోస్టులో స్వయంగా వెల్లడించారు. ఈ రెండు పదవుల ద్వారా తనకు లభించే ఆదాయాన్ని మొత్తం తన భార్య అక్షతా మూర్తితో కలిసి ప్రారంభించిన 'ది రిచ్‌మండ్ ప్రాజెక్ట్' అనే ఛారిటీ సంస్థకు విరాళంగా ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆంత్రోపిక్ సంస్థలో సునాక్ పాత్ర ప్రధానంగా అంతర్గత వ్యవహారాలకు, వ్యూహాత్మక సలహాలకు మాత్రమే పరిమితం కానుంది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిణామాలపై ఆయన కంపెనీకి మార్గనిర్దేశం చేస్తారు. ఇక మైక్రోసాఫ్ట్‌లో కూడా ఆయన ఇదే తరహా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలో జరగబోయే మైక్రోసాఫ్ట్ వార్షిక సదస్సులో ఆయన ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ నియామకాలకు సంబంధించి బ్రిటన్‌లో మాజీ మంత్రులు, ఉన్నతాధికారుల కొత్త ఉద్యోగాలపై నిబంధనలను పర్యవేక్షించే 'అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ ( నిర్దేశించిన షరతులకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు ఆంత్రోపిక్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. నిబంధనల ప్రకారం, రిషి సునాక్ మంత్రి పదవి నుంచి వైదొలిగిన నాటి నుంచి రెండేళ్ల పాటు ఈ కంపెనీల తరఫున బ్రిటన్ ప్రభుత్వాన్ని లాబీయింగ్ చేయడానికి వీల్లేదు. అలాగే, ప్రభుత్వంలో ఉన్నప్పుడు తనకు తెలిసిన రహస్య సమాచారాన్ని

ఈ పదవుల కోసం ఉపయోగించకూడదని ACOBA స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గత జులైలో రిషి సునాక్ ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్‌లో సలహాదారుగా తిరిగి చేరిన విషయం తెలిసిందే. 2000వ దశకం ప్రారంభంలో ఆయన ఇదే సంస్థలో అనలిస్ట్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.

# డొనాల్డ్ ట్రంప్‌కి దక్కని నోబెల్ శాంతి బహుమతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతోకాలంగా ఆశిస్తున్న నోబెల్ శాంతి బహుమతి ఈసారి కూడా ఆయనకు అందని ద్రాక్షగానే మిగిలింది. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ చేసిన ప్రచారంతో సహా, అనేక వివాదాస్పద వాదనలతో ఈ పురస్కారం కోసం తీవ్రంగా ప్రయత్నించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతిని వెనిజులాకు చెందిన విపక్ష నేత, ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. నోబెల్ బహుమతి ప్రకటన అనంతరం కమిటీ ఛైర్మన్ జార్గెన్ వాట్నే ఫ్రైడ్నెస్ మాట్లాడుతూ, తమ నిర్ణయం కేవలం గ్రహీతల ధైర్యసాహసాలు, చిత్తశుద్ధిపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. "ప్రతి ఏటా మాకు వేలాది సిఫార్సు లేఖలు వస్తాయి, మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారాలు జరుగుతాయి. కానీ మా నిర్ణయాలు ఆల్ఫ్రెడ్ నోబెల్ సంకల్పానికి అనుగుణంగానే ఉంటాయి" అని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా ట్రంప్ ప్రచార సరళిని ఉద్దేశించినవేనని విశ్లేషకులు భావిస్తున్నారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న కీలకమైన, ఐక్యతా శక్తిగా మరియా కొరినాను కమిటీ ప్రశంసించింది. నోబెల్ పురస్కారం కోసం ట్రంప్, వైట్‌హౌస్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. గత నెల ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కూడా ట్రంప్ తన శాంతి యత్నాల గురించి గొప్పగా చెప్పుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య మే నెలలో ఉద్రిక్తతలను తానే చల్లార్చానని ఆయన బలంగా వాదించారు. అయితే, పాకిస్థాన్ ప్రత్యక్ష అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ జరిగిందని, ఇందులో ట్రంప్ పాత్ర ఏమీ లేదని భారత్ అప్పట్లోనే తీవ్రంగా ఖండించింది. దీనితో పాటు ఇజ్రాయెల్-ఇరాన్, రువాండా-కాంగో, సెర్బియా-కొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తానే పరిష్కరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. వాస్తవానికి వీటిలో కొన్ని పూర్తిస్థాయి యుద్ధాలు కాకపోగా, మరికొన్నింటిలో ఉద్రిక్తతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నోబెల్ బహుమతిపై ట్రంప్‌కు ఉన్న ఆసక్తి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు గతంలో ఈ పురస్కారం వచ్చినప్పుడు, ఏమీ చేయకుండానే ఆయనకు బహుమతి ఇచ్చారంటూ ట్రంప్ తీవ్రంగా విమర్శించిన విషయం తెలిసిందే.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సూపర్ జిఎస్‌టిపై అందరికి అవగాహన అవసరం

- అన్నివర్గాలకు ప్రయోజనకరం సూపర్ జిఎస్‌టి 2.౦
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,అక్టోబరు 10:** సూపర్ జిఎస్‌టిపై అందరికి అవగాహన అవసరం, అన్నివర్గాలకు ప్రయోజనకరం సూపర్ జిఎస్‌టి 2.%శీ% అని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టి శ్లాబులను కేంద్ర ప్రభుత్వం సవరించిందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. ఇది మంచి పరిణామమని దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ప్రజలకు మేలు చేసే ఉద్దేశ్యంతో, కాఫీ హౌస్ లో వాణిజ్య పన్నులశాఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రదర్శన మరియు విక్రయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టిని నాలుగు శ్లాబులనుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ పేరుతో నెలరోజులపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలు నుంచి జిల్లా వరకు అన్ని స్థాయిల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యులపై భారాలు తగ్గుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు రావడం ద్వారా, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, సహాయ కమిషనర్ అచ్చుయ్య, వాణిజ్యపన్నుల శాఖ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# కుంగిన కాండ్రంగివలస సమీపంలో గల ప్రధాన కల్వర్టు





- నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం.
- వాహనం రాకపోకలకు తీవ్ర అంతరాయం - ప్రజలు ఇక్కట్లు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.**మండలంలో గల బాబుశాల పంచాయతీ, కాండ్రంగివలస గ్రామ సమీపంలో ఉన్న ప్రధాన కల్వర్టు శుక్రవారం కుంగిపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహనాలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారుగా 15 గ్రామాల గిరిజన ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడంతో భారీ వాహనాలు రోడ్డు నిర్మాణ సామాగ్రి గ్రావెల్ లోడుతో వంతెన పైనుండి వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వంతెన కుంగిపోయి ఓ భాగం విరిగిపడ్డాయి. దిగువన భారీ రంధ్రం ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు వివిధ శాఖల ఉద్యోగస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ రహదారి గుండా నాలుగు చక్రాల వాహనాలు తిరిగేందుకు ఎటువంటి అవకాశం లేకుండా పోయిందని, కల్వర్టు నిర్మాణం చేపట్టి కనీసం రెండు సంవత్సరాల గడవకముందే కల్వర్టు శిథిలం కావడంతో సంబంధిత గుత్తేదారులపై స్థానిక గిరిజన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లోపంగానే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెన కుంగిపోవడంతో కుమడ, బాబుశాల, రూడకోట పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు కుంగిపోయిన వంతెనను పరిశీలించి త్వరితగతిన కల్వర్టు మరమ్మతులు చేపట్టాలని బాబుసాల పంచాయితీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పాంగి దళపతి, ఎస్ పురుషోత్తం, పాంగి గౌతమ్ లు డిమాండ్ చేస్తున్నారు.

# జగన్ పర్యటనకు జనం వెల్లువ

# ప్రభుత్వంపై ప్రజాగ్రహం వెల్లివిరిసింది

- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ఆశలను దెబ్బతీసే నిర్ణయం కే.కే. రాజు



**విశాఖపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ నర్సీపట్నం పర్యటన సందర్భంగా ప్రజలు అశేషంగా తరలి వచ్చి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. పలు అడ్డంకులు, పోలీసులు విధించిన ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రజలు జంకకుండా పాల్గొనడం ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తికి నిదర్శనమని ఆయన అన్నారు.

విశాఖ వైయస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కే.కే. రాజుతో కలిసి మీడియాతో మాట్లాడిన గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శన కోసం జగన్ గారు వెళ్లేందుకు 60 కి.మీ ప్రయాణానికి 6 గంటలు పట్టింది. అంత భారీగా ప్రజలు ఆయనను ఆహ్వానించారు. ఇదే ప్రజల ప్రేమకు, ప్రభుత్వంపై వారి ఆగ్రహానికి నిదర్శనం" అన్నారు.

ప్రజల మద్దతు జగన్ పక్షానే

ప్రజలు పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అంగీకరించడం లేదు. పేద విద్యార్థుల కలల్ని ధ్వంసం చేసే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్ హయాంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ నిర్మాణం మొదలుపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇప్పటి వరకు 7 కాలేజీల పనులు పూర్తి అయ్యాయని ఆయన గుర్తు చేశారు.

పీపీపీ వల్ల పెరిగిన ఫీజులు

గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, మా హయాంలో ఉచిత సీట్లకు ట్యూషన్ ఫీజు రూ.15 వేలుగా ఉండేది. ఇప్పుడు పీపీపీ మోడల్ వల్ల రూ.3.5 లక్షలుగా పెరిగింది. బీ కేటగిరీ సీట్లకు రూ.19 నుంచి రూ.20 లక్షలు, మేనేజ్‌మెంట్ సీట్లకు రూ.60 లక్షల వరకు నిర్ణయించారు. ఇది పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం" అన్నారు.

ప్రజా సమస్యల వెల్లువ

జగన్ పర్యటనలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగు లు, వీధి వ్యాపారులు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, ఏపీఐఐసీ నిర్వాసితులు, బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు ఇలా ప్రతి వర్గం ప్రజలు తమ సమస్యలను జగన్ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. "ప్రజలు చెప్పిన ప్రతీ సమస్యకు జగన్ స్పందించారు, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు" అని తెలిపారు. ఉత్తరాంధ్ర లో జగన్ హయాంలో అభివృద్ధి

ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, కురుపాం ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, సాలూరు ట్రైబల్ యూనివర్సిటీ, విజయనగరం, పార్వ తీపురం, పాడేరు, నర్సీపట్నం మెడికల్ కాలే జీలు ఇవన్నీ జగన్ పాలనలో ప్రారంభమైన అభివృద్ధి ఫలితాలేనని చెప్పారు. చంద్రబాబు నాలుగోసారి సీఎం అయినా ఉత్తరాంధ్రకు చే యిందే లేదు. వైయస్సార్‌సీపీ కాలంలో జరిగిన అభివృద్ధిని ఆయన ఫోటోలకు పరిమితం చేస్తు న్నారు అన్నారు

.సీ.పీ. తీరు అభ్యంతరకరం విశాఖ పోలీస్ కమిషనర్ వ్యవహారశైలిపై గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మాజీ ముఖ్యమంత్రిపై సీపీ ప్రవర్తన హద్దులు దాటింది. ఆయన హుందాగా వ్యవహరించి ఉండాలి. రాజకీయ వ్యాఖ్యలు చేయడం సీపీకీ తగదు" అని అన్నారు.సీ.ఎం.రమేష్‌పై తీవ్ర విమర్శలు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌పై విమర్శలు గుప్పించిన ఆయన, "సీఎం రమేష్ అంటే కామన్ మ్యాన్ కాదు, కాపిటలిస్ట్ మ్యాన్. ఆయనకు భూములు, ఫ్యాక్టరీలు, కాలే జీలే కావాలి. పీపీపీ విధానాన్ని ఆయనే సమర్థిస్తున్నారు, ఎందుకంటే ఆయనకే ప్రయోజనం ఉంది" అని వ్యాఖ్యానించారు.విద్యార్థుల మరణంపై ఆవేదన నర్సీపట్నం పర్య టన అనంతరం కేజీహెచ్‌లో జాండిస్‌తో చికిత్స పొందుతున్న విద్యార్థులను జగన్ పరామర్శించారని, చనిపోయిన ఇద్దరు బాలికల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పార్టీ తరపున పరిహారం ప్రకటించారని గుడివాడ తెలిపారు.

కే.కే. రాజు వ్యాఖ్యలు

వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కే.కే. రాజు మాట్లాడుతూ, "ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం వైద్య రంగంపై కక్షతో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ప్రజలు, వైయస్సార్‌సీపీ దీనిని అడ్డుకుంటారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.

ఈ సమావేశంలో విశాఖ తూర్పు సమన్వయ కర్త మొల్లి అప్పారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగన్ అసత్యాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు



టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ విమర్శ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 10 :**వైఎస్ జగన్ నర్సీపట్నం పర్యటనలో ప్రజలను అసత్యాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జగన్ వితండవాదం, అబద్ధాలతో నిండిన ప్రసంగం చేశారని, ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం ఆయన సహజ స్వభావమని ఎద్దేవా చేశారు.జగన్ పాలనలో కేవలం నాలుగైదు మెడికల్ కాలేజీలలో మాత్రమే 40 శాతం పనులు జరగగా, మిగిలినవి పునాదుల దశలోనే ఉన్నాయని నజీర్ తెలిపారు. అంతేకాక, జగన్ ప్రభుత్వంలోనే 35 శాతం మెడికల్ సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ కోటాలో రూ.12 లక్షలకు, 15 శాతం ఎన్ఆర్ఐ సీట్లు రూ.20 లక్షలకు విక్రయిస్తూ జీఓ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజా సేవ కాదని, అధికారం దోపిడీ సాధనమని భావించిన జగన్ ప్రభుత్వం ఇప్పుడు అబద్ధాలతో మళ్లీ ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తోంది," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమర్‌నాథ్‌పై కూడా నజీర్ విమర్శలు గుప్పించారు. "కోడిగుడ్డు మంత్రిగా పేరొందిన అమర్‌నాథ్ పార్టీ పెద్దల ప్రసన్నత కోసం నోటికి వచ్చినట్లే అసత్యాలు చెబుతున్నారు," అని ఎద్దేవా చేశారు.

సాక్షి చానెల్‌లో మాత్రమే గ్రాఫిక్స్‌తో ప్రజలు ఎక్కువగా హాజరైనట్లు చూపిస్తున్నారని, కానీ వాస్తవానికి ఉత్తరాంధ్ర ప్రజలు జగన్ అబద్ధాలకు స్పందించలేదని నజీర్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పేదల పక్షపాతులు అని, వారు చేసే ప్రతి నిర్ణయం ప్రజల మేలు కోసం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. "గత ఐదేళ్లలో మెడికల్ కాలేజీలకు కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు," అని ప్రశ్నించారు.

చివరగా, అమర్‌నాథ్ వాస్తవాలు తెలుసుకోవా లని,

# విద్యార్థినుల మరణాలపై కాంగ్రెస్ పార్టీ సమగ్ర నివేదిక అందజేత.



పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి.

**గుమ్మలక్ష్మీపురం. అక్టోబర్ 10.పెన్ పవర్.**పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి దృష్టికి గిరిజన విద్యార్థులు మరణాలపై కాంగ్రెస్ పార్టీ సమగ్ర నివేదిక అందజేత.కురుపాం గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల సంభవించిన గిరిజన విద్యార్థులు పి. అంజలి,టి.కల్పన మరణాలు,పచ్చకామర్లు వ్యాధి తీవ్రతతో అనారోగ్యానికి గురై,విశాఖపట్నం కేజీహెచ్ లో చేర్చబడిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి మంగళవారం నాడు సదర్శించారు.అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకోవడమే గాక,పదో తరగతి విద్యార్థులు ఇరువురు మృతికి చింతిస్తూ,మెరుగైన వైద్యం అందించేలా అక్కడే వైద్యాధికారులకు ఆదేశించారు.ఈ పై గిరిజన విద్యార్థుల మృతికి గల కారణాలు,గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న అద్వానపు పరిస్థితులు,సిబ్బంది నిర్లక్ష్యంపై కురుపాం కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష పరిశీలనతో కూడుకున్న సమగ్ర నివేదిక ఏపీసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి కి అందజేసినట్లు కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతాక బుల్లిబాబు,సాలూరు,పార్వతీపురం నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు గేదెల రామకృష్ణ,బత్తిన మోహన్ రావు మరియు కురుపాం,గుమ్మ లక్ష్మీపురం మండలాల కాంగ్రెస్ నూతన అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్,కోలక జయరాం పాల్గొన్నట్లు చిన్నారావు పేర్కొన్నారు.

# కూటమి పాలనలో మద్యం, వైద్యం, విద్య కల్తీ మయం



వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, అక్టోబర్ 10 :**వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్య క్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మద్యం, మంచినీళ్లు, పిల్లల భోజనం, ఆసుప త్రుల మందులు అన్ని కల్తీ మయం అయ్యా యని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.వరుదు కళ్యాణి తెలిపినట్టు, నేడు రాష్ట్రంలో ప్రతి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమే. ఈ స్కామ్‌లో కీలకంగా టీడీపీ నేతల ప్రమేయం ఉన్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. ఆమె సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తూ, సూత్రధారులు బయటపడే అవకాశం ఉంది అని పేర్కొన్నారు.అదేవిధంగా, చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పటి నుండి కల్తీ మద్యం అమ్మకాలు జోరు పెరిగాయని, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మద్యం షాపులు ఇచ్చి, రాత్రిపూట కూడా అమ్మకాలు అనుమతిం చారని వరుదు కళ్యాణి గుణించుకున్నారు.

వైయస్సార్సీపీ నాయకురాలు ఈ కూటమి ప్రభుత్వాన్ని "కల్తీ ప్రభుత్వం"గా ఖరారు చేశారు. మద్యం వల్ల రాష్ట్రంలో నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై దాడులు పెరగడం తీవ్రతరం అయ్యాయని హెచ్చరించారు.

వరుదు కళ్యాణి చివరగా, కల్తీ మద్యం వ్యతిరేకంగా మహిళలతో కలిసి పోరాటం కొనసాగి స్తాం. ప్రజా కోర్టులో కూటమి పాలనకు తగిన శిక్ష త్వరలోనే తప్పకుండా వస్తుంది అన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి





- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్ కు 137 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 10:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 137 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.
అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.న్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని**

పాడేరు మండలం గొందూరు పంచాయతి బొడ్డుమామిడి గ్రామ సర్పంచ్ సీదరి రాంబాబు సర్పంచ్ సి సి రోడ్లు మరియు కాలువలు గురించి అర్జీ అందజేశారు
అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతి వై కొత్తవలస గ్రామస్తులు బి జ్యోతి , బి లక్ష్మి , జి కమల , చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారు. ఆశా కార్యకర్తలుగా నియమించమనికోరుతూ వినతి పత్రం సమర్పించారు
అరకు వ్యాలీ మండలం సుంకరమెట్ట పంచాయతి పిరిబంధ గ్రామ సర్పంచ్ జి చినబాబు ప్రభుత్వ గిరిజన సంక్షేమ స్కూల్ నందు నూతన భవనం నిర్మించమని అర్జీ పెట్టారు
జి కె వీధి మండలం దుప్పులవాడ పంచాయతి దుప్పులవాడ గ్రామస్తుడు ఎం సురేష్ , రేషన్ కార్డ్ మంజూరు కొరకు వినతిపత్రం సమర్పించారు
దేవీపట్నం మండలం తన్నూరు పంచాయతి కె. గొందూరు గ్రామస్తులు టి శ్రీ కృష్ణ , కె రాములు, టి సోమలమ్మ డీ ఫారం పట్టా నష్ట పరిహారం కొరకు అర్జీ సమర్పించారు
పెదబయలు మండలం ఇంజరి పంచాయతి సాలెబుల గ్రామస్తుడు కె రంగారావు రెండవ వీధికి బ్రిడ్జి మరియు సి సి రోడ్ మంజూరు కొరకు వినతి పత్రం సమర్పించారు
ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ. జయ ప్రతాప్ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం... ప్రజల హక్కు

- కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ.
- ఆవిష్కరించిన శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరియు వైసీపీ మండల నాయకులు



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 10:** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులతో పాటు మండల నాయకులు పాల్గొని కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరించారు.
ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంచి మనసుతో 2019-24 మధ్య వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్మించిన కొత్త మెడికల్ కాలేజీలను ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నిర్ణయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ మండల స్థాయి నుండి గ్రామ స్థాయిలో రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజాభిప్రాయలు సేకరించి కోటి సంతకాలు సేకరణ చేసి నవంబర్ 12 తేదీన జిల్లా కేంద్రంలో బారి ర్యాలీతో వినతి పత్రాలు అందజేసి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు.జి మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్యకొండం నాయుడు, కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, జి.కే వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు బెన్నిబాబు, రాష్ట్ర ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు నీలపు సూరిబాబు, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు దూసురు సన్యాసి రావు, కాడేలి సర్పంచ్ వనుగు బసవన్న దొరా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల రిలే నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించిన ఎంపీపీ

- సంఘీభావం ప్రకటించిన సిపిఎం పార్టీ ఎంపీటీసీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పెదవలస-చాపరతిపాలెం గ్రామాల్లో జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ కాఫీ తోటలు కోల్పోతున్న ఆదివాసీ గిరిజన రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు గూడెం కొత్త వీధి మండల ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు.మండల ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, "కాఫీ తోటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఇది అన్యాయం. బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగుతుంది" అని అన్నారు. వైస్ ఎంపీపీ , ఎంపీటీసీ సీపీఎం నాయకుడు అప్రంగి బొజ్జిబాబు కూడా ఈ దీక్షకు మద్దతు ప్రకటించారు.వారు మాట్లాడుతూ, "రహదారి నిర్మాణం ఇరువైపులా ఉన్న కాఫీ తోటలను నాశనం చేసింది. దీని వల్ల జీవనాధారం కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి. ఇది సాధించేదాకా మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.14వ తేదీన నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. నష్టపరిహారం చెల్లింపును వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ప్రజాప్రతినిధుల ఈ సంఘీభావం కాఫీ రైతులకు మద్దతు మాత్రమే కాక, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే దిశగా కీలకంగా మారనుంది.

## రైతులను మోసగిస్తే దళారుల పై కఠిన చర్యలు తీసుకుంటాం.

- సంతలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్10** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఈ శనివారం సంతలో అరకు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరి లక్ష్మి, వైస్ చైర్మన్ జ్ఞాన్ ప్రకాష్ మరియు పాలక వర్గం సభ్యులు హుకుంపేట మార్కెట్ ను పరిశీలించనున్నారు. మరియు మార్కెట్ లో రైతులకు కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటారు. మార్కెట్ లోని తూనికల సమస్యలు,సంతలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగితెలుసుకుంటారు. కావున రైతులు ఈయొక్క సదావకాశాన్ని వినియోగించుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్ పిలుపునిచ్చారు.

## అరకు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సమావేశం.



- బోరి లక్ష్మి చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు.
- సమావేశంలో పాలుగున్న వైస్ చైర్మన్ కంబిడి జ్ఞానప్రకాష్.

**పెన్ పవర్ అరకు హుకుంపేట. అక్టోబర్ 10.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మార్కెట్ యార్డులో పాలకవర్గ సమావేశం బోరి లక్ష్మి చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు సమావేశంలో వైస్ చైర్మన్ కంబిడి జ్ఞానప్రకాష్ మాట్లాడుతూ. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేస్తామని ఈ సమావేశంలో చైర్మన్ వైస్ చైర్మన్ అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు. మాట్లాడుతూ మార్కెట్లలో త్రాగునీరు టాయిలెట్స్ గోడౌన్స్ మరియు సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయాలని చైర్మన్ బోరి లక్ష్మిను మరియు వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ ను కోరారు అయితే పలు సమస్యలపై పై అధికారులకు తెలియజేసి త్వరలోనే సభ్యులకు కోరినవి చేయడానికి కృషి చేస్తామని చైర్మన్ వైస్ చైర్మన్ అన్నారు. తదుపరి కించమండ వారపు సంతలో వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ పర్యటన చేసి రైతులు పండించిన పంటలు క్యారెట్ క్యాబేజీ వేరుశనగ ధరలు సంతల్లో రైతుల్ని అడిగి తెలుసుకున్నారు రైతులు వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్ ను గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరాగా. తప్పకుండా ఈ సమస్యపై కృషి చేస్తామని వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు వాసుదేవ్ కోటి బాబు సూర్య కళ నీలమ్మ ఎడాల చిట్టిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.



## వైద్య కళాశాల ప్రైవేటీకరణ వద్దు. వైఎస్ఆర్ సీపీ నాయకులు.



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 10 :** అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం అధ్యక్షులు పాంగి అనిల్ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు.
వైద్యకలశాల ప్రైవేటీకరణ రద్దు చేయాలి ఈ కార్యక్రమం పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు. పేద మధ్య ప్రజలు కు ఎంతో ఉపయోగకరంగా వైద్య సేవలు వైద్య విద్య చేకూర్చేందుకు గత ప్రభుత్వం మెడికల్ కాలేజ్లను తీసుకుని వచ్చిందని అయితే కూటమి ప్రభుత్వం దాన్ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద మరియు మధ్య తరగతి తరగతులకు ఉచిత వైద్యం మరియు వైద్య విద్య అందరిని ద్రాక్షగా మిగిలిపోతుందని వైఎస్ఆర్సిపి నాయకులు అభిప్రాయపడ్డారు అంతేకాకుండా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వద్దు అనే కార్యక్రమం పై రచ్చబండ నిర్వహించి కోటి సంతకాలను సేకరించాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ మరియు అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు గుర్రై చనిపోయిన పశువుల బాధితులకు నష్టపరిహారం అందించండి మహాప్రభూ !

- గ్రీవెన్స్ లో గౌరవ కలెక్టర్ దృష్టికి బాధితులు మొర
- మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ల వై కుమార్
- గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 10:** గత కొంతకాలంగా ఆదివాసి ప్రాంతంలో ఎడతెరిపిలేని భారీ వర్షాల మూలంగా జిల్లాలో రోజు అనేక ప్రాంతంలో భారీ పిడుగులతో భారీ వర్షాలకు వందల సంఖ్యలో మూగజీవులు మృత్యువాత పడడం జరుగుతుంది. ఈనెల ఒకటో తేదీన పెదబయలు మండలం లక్ష్మి పేట పంచాయతీ కోడువలస గ్రామానికి చెందిన రైతు పశువులను మేపడం కోసం అడవికి తీసుకెళ్లడంతో ఉన్నట్టుండి ఆకస్మికంగా భారీ వర్షంతో పిడుగులు ఆ పశువులపై పడడంతో అక్కడికక్కడే 10 మంది రైతు లకు చెందిన సుమారు 20 తలల దుక్కి టేద్దులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. దీంతో ఆ గ్రామానికి చెందిన రైతులు ఒక్కసారిగా ఆ పరిస్థితిని చూసి కన్నీరు మున్నీరు అయ్యారు , వీటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వీటిని పరిశీలించి సుమారు 5 లక్షల వరకు ఆ గ్రామానికి చెందిన రైతులకు నష్టం వాటిల్లిందని అంచనా వేయడం జరిగింది. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు పలుమార్లు జరిగినప్పటికీ ఆనాటి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందించే కార్యక్రమం చేసి ఉన్నాము. గతంలో నాటి కలెక్టర్ రైతులకు విశాఖపట్నం గోశాలలో జీవిస్తున్న పశువులు తీసుకొచ్చినప్పటికీ ఈ వాతావరణం లో జీవించలేని పరిస్థితులలో రెండు లారీల ద్వారా తీసుకొచ్చిన వారం రోజుల్లోనే చనిపోయిన సందర్భాలు ఉన్నాయి, కావున కలెక్టర్ మంచి మనసుతో ఆలోచన చేసి రైతులకు గిరిజన ప్రాంతంలో పెరిగేటటువంటి ఆవులను మాత్రమే అందించే విధంగా చూడాలని బాధితులు, ప్రజా సంఘ నాయకులు గౌరవ కలెక్టర్ ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కోడువలస గ్రామానికి చెందిన బాధిత రైతులు మరియు కొమ్మ బాలరాజు ,బత్తీరి నరేష్, రామన్న తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది.

## కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన సి.ఎస్.సి.ట్రస్టు.




**అరకులోయ పెన్ పవర్ 10:** అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ మారుమూల ప్రాంతమైన ధనసనివలస గ్రామంలో సి ఎన్ సి ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు శుక్రవారం బట్టలు పంపిణీ చేశారు. లోతేరు కొండవీదిలో దడదడవలస గ్రామములో స్త్రీలకు వారి స్వయం ఉపాధి కల్పన కొరకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ వరలక్ష్మి శ్రీనుబాబు సెక్రెటరీ కిల్లో. అప్పలస్వామి ట్రస్ట్ మెంబర్లు తెలగంజి.బికారి, అడారి. అజయ్ కుమార్ , మాదల. శ్రీనివాసరావు, కిల్లో సింహాద్రి సోమేలి. రాజేంద్రప్రసాద్ దూసరి కృష్ణ మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు ట్రస్ట్ ద్వారా ట్రైనింగ్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని ట్రస్ట్ చైర్మన్ .వరలక్ష్మి శ్రీనుబాబు తెలిపారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు సి ఎస్ ఎన్ సి ట్రస్టు ఆధ్వర్యంలో జరగడం గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. లోతేరు పంచాయతీ ఇరగయి పంచాయితీలలో కొన్ని గ్రామాలను ఇదేవిధంగా కుట్టుమిషన్ సెంటర్లు ఓపెనింగ్ చేసి ప్రతి మహిళలకు ఉపాధి కల్పన కల్పించాలని సి.ఎస్.ఎన్ ట్రస్టు సభ్యులు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ మానసిక దినోత్సవం

- విపత్తుల అత్యవసర పరిస్థితులలో
- మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు
- డాక్టర్ డి.హేమలతాదేవి
- ముఖ్య పరివేక్షక అధికారిని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి పాడేరు.






**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 10:**గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు గవర్నమెంట్ మెడికల్ విపత్తుల అత్యవసర పరిస్థితులలోకాలేజ్ పాడేరు లో జరిగిన ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా మన ప్రిన్సిపల్ , అడిషనల్ డీఎంఈ, సూపర్ ఇంటెండెంట్ అయినటువంటి డాక్టర్ హేమలత దేవి ఆధ్వర్యంలో విపత్తులు, అత్యవసర పరిస్థితులు లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన సహాయం పొందడం గురించి అవగాహన సదస్సు ర్యాలీ మరియు మీటింగ్ జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని విపత్తులలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల గురించి లైవ్ ఎగ్జాంపుల్స్ తో చక్కగా వివరించారు.

అలాగే డాక్టర్ టి ఎస్ ఎన్ రాజు అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రి మాట్లాడుతూ డబ్ల్యు హెచ్ ఓ ఈ సంవత్సరం ఈ విషయం గురించి ప్రస్తావించడానికి గల కారణాలు మరియు విపత్తులు సంభవించినప్పుడు సైకలాజికల్ ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలి అనే విషయాలపై అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో భాగంగా విపత్తులు కలిగినప్పుడు మొదటగా రెస్పాండ్ అయ్యేటటువంటి మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది ఫైర్ సిబ్బంది ఎన్ డి ఆర్ ఎఫ్ , ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీసులు ఈ విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు కార్యక్రమంలో ఆసుపత్రిలోని డాక్టర్లు ఫ్యాకల్టీ స్టాఫ్ నర్సులు సెక్యూరిటీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది మరియు ఇతర ఆసుపత్రి ఉద్యోగస్తులు పేషెంట్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ బుజ్జిబాబు సారాధ్యంలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలోని దేవరపల్లి పంచాయతీలో ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ గ్రామసభకు వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, బిజెపి మండల అధ్యక్షుడు కాకురు శేఖర్, వార్డు మెంబర్ శెట్టి రామరాజు, పీసా ఉపాధ్యక్షుడు మొట్టడం రాంబాబు, పీసా సెక్రెటరీ కుమ్మరి రామలింగం, సచివాలయం సిబ్బంది మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం ద్వారా మనం ఆది కర్మ యోగి అభియాన్ ప్రాముఖ్యత గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించుకోవచ్చు. ప్రతి ఒక్కరి సహకారం తో గ్రామాభివృద్ధికి కీలకమైన అడుగులు వేయగలుగుతాం” అని తెలిపారు. వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు కూడా మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాలు మన గ్రామాలలో పౌరాహిత్యాన్ని ప్రోత్సహించి, ప్రజలకు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయి. ప్రతి ఒక్కరు తమ పాత్రను నెరవేర్చుకోవడం ద్వారా మాత్రమే గ్రామం ప్రగతి దిశగా పయనించగలుగుతుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు గణనీయంగా పాల్గొని సాంకేతిక సహాయం అందించారు.

# మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.



**అరకులోయ పేన్ పవర్ 10:**పీపీపీ వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన అని,
వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల పోస్టర్ను ఆవిష్కరించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం. శుక్రవారం అరకు నియోజకవర్గం మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు,మాజీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన“కోటి సంతకాల సేకరణ కార్యక్రమం” పోస్టర్ను వైసీపీ నేతలతో కలిసి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 45 రోజులకు పైగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని,ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకెళ్తుందని అన్నారు.మాజీ సీఎం శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని,అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని,మరో మూడు తుదిదశకు చేరుకున్నాయని,చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి మనసు రావడం లేదని అన్నారు. అన్ని సదుపాయాలు సమకూర్చినా చంద్రబాబు అడుగు ముందుకు వేయడం లేదని,ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం పెద్ద కష్టమేమీ కాదని,పీపీపీ వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన అని,ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్థితిని తెస్తున్నారని మండిపడ్డారు.

పేదవాడికి వైద్యం అందాలంటే కచ్చితంగా మెడికల్ కాలేజీలా అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు.మాజీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్. ఎంపీపీ రంజపల్లి ఉషా రాణి. మండల పార్టీ అధ్యక్షులు స్వాభి రామ్ మూర్తి.జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు. గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కొండబాబు. వైస్ ఎంపీపీ రామన్న.సర్పంచులు పెట్టిలి సుస్మిత ,దురియా భాస్కర రావు, తెరవాడ వెంకట్ రావు.ఎంపీటీసీ దురియా ఆనంద్ కుమార్. మండలం బూత్ కమిటీ ఇన్చార్జ్ బోయి కిరణ్. మండల పార్టీ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, గుడివాడ ప్రకాష్. కొర్ర అర్జున్ రావు. సోనియా, కామేష్. జగన్ ,సుబ్రయ్యా ,జన్ని అర్జున్,నాగరాజు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో సూపర్ జీఎస్టీ కార్యక్రమం

## ఘనంగా సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు నిర్వహణ





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సూచనలతో, ప్రజలకు ఆర్థిక సేవలపై అవగాహన పెంచే ఉద్దేశంతో సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ సర్వే కార్యక్రమాన్ని 92వ వార్డు వెంకటాపురం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు, వార్డు ప్రెసిడెంట్ కంపర ఆనంద్, నాయకులు సురేష్, గణేష్, సీఓ తిరుమలరావు, ఆర్పీ సభ్యులు మరియు డ్వాక్రా గ్రూప్ మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సులో ప్రభుత్వ విధానాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ముఖ్యంగా జీఎస్టీ చట్టం ద్వారా లభించే ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. తక్కువ ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించే సూపర్ సేవింగ్స్ కాన్సెప్ట్‌ను వివరించారు. పౌరులలో చైతన్యం కల్పించేందుకు, ప్రభుత్వ పథకాలపై వారికి పూర్తి సమాచారం ఇవ్వడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఇచ్చారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు నిజమైన మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి వాడి%-%ప్రతి ఇంటికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని నేతలు పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణం

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవంగా వెలిగిపోయే సింహాచలం పుణ్యక్షేత్రంలో శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆర్జిత సేవలలో భాగంగా అర్చకులు ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో కలిసి మండపంలో అధిష్టింపజేశారు. భక్తులు తమ గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్ర ఆగమశాస్త్ర పద్ధతిలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర%-%బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. అనంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలు కొనసాగగా భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు పంపిణీ చేయబడ్డాయి. చివరిగా స్వామివారి అంతరాలయ దర్శనం భక్తులకు కల్పించబడింది.

# సింహాచలంలో వైభవంగా తిరువీధి మహోత్సవం నిర్వహణ







**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** నమో నారసింహ..దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న విశాఖపట్నం సమీపంలోని సింహాచలం లోని శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో, ఈరోజు శుక్రవారం, తిరువీధి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో నాలాయిర అధ్యాపకులు ఎంతో భక్తిశ్రద్ధలతో దివ్యప్రబంధ పారాయణం చేయగా, స్వామివారికి గానం రూపంలో అర్చన నిర్వహించారు. వారి గానంలో ప్రతిధ్వనించిన ఆధ్యాత్మికత భక్తులను ఆకట్టుకుంది. అలాగే, వేద పండితులు వేద పారాయణం ద్వారా స్వామివారికి మహిమాన్విత సేవలందించారు. వేదఘోషలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. తిరువీధి లో ఉత్సవమూర్తి స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనం ఇవ్వగా, వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి, ఆనందభాష్పాలతో పులకించారు. పంచవర్ణాల పుష్పాలంకారాలతో, మంగళవాయిద్యాల మధ్య సాగిన ఈ ఉత్సవం భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

# కాంగ్రెస్ పార్టీ లోకి టిడిపి, వైసిపి నాయకులు చేరిక.

**.టిడిపి,వైసీపీ ల వీర అభిమానులు పార్టీను విడచి కాంగ్రెస్ లోకి.**

**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 10 పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గంలో టిడిపి-వైయస్సార్సీపీ ల నుంచి ఆయా పార్టీల నాయకులు కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకులు చిన్నారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు మంగళవారం విశాఖలో గల నోవాటెల్ హోటల్లో.జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఇరువురిని పార్టీలోకి చేర్చారు.ఈ సందర్భంగా అడ్డాకుల చిన్నారావు. మాట్లాడుతూ.వీరిలో మీసాల ఫ్రాన్సిస్ ఏ.పీ.ఎస్.ఆర్.టి.సి.ట్రేడ్ యునియన్ నాయకుడు,తెలుగు దేశం పార్టీ వీరాభిమాని,2024లో కురుపాం నియోజకవర్గం లో పార్టీ గెలుపునకు తపించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీకి గుడ్ బాయ్ చెప్పగా.

వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్రను పోసిస్తూ,తనదైన పంథాలో 2019లో కురుపాం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు,ప్రత్యేకంగా గుమ్మలక్ష్మీపురం మండలంలో గల గిరిశిఖర గ్రామాల్లో పెద్ద మొత్తంలో వైఎస్ఆర్సిపి కి ఓట్లు రాబెట్టడంలోనూ కృషిచేసిన యువ నాయకుడు కోలక జయరాం.వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విడిచి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసినట్లు చిన్నారావు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.



## బంధ వీధిలో ఘనంగా గ్రౌండింగ్ మేళా



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బంధ వీధి గ్రామంలో పీఎం జాన్ మాన్ గృహాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 16 గృహాలకు గాను ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో, బిహెచ్వి రమణబాబు, సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ సారాధ్యంలో కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా గ్రౌండింగ్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీఎం జాన్ మాన్ పథకం ద్వారా గ్రామంలో పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలకు స్థిరమైన నివాసం కల్పించడం జరుగుతుందని దీన్ని లబ్ధిదారులు అందిపుచ్చుకొని గృహ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఎంపీడీవో రమణబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మరింత మంది గ్రామస్తులకు తమ సొంత ఇల్లు కలగటం ఒక గొప్ప అవకాశం. దీనివల్ల గ్రామాభివృద్ధికి తోడ్పడటంతో పాటు పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఏఈ పసుపులేటి లక్ష్మీవిమల మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు, పసుపులేటి చిట్టి పడాల్,కూటమి నాయకులు పంద్ర నూకరాజు, విరోజి త్రిమూర్తులు,గిరిజన సంఘం నాయకులు కొర్ర బాలయ్య, వైసీపీ నాయకులు నారాయణ, గ్రామ పెద్దలు చంటి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.....

- ఎంపీడీవో ఎం.సత్య శ్రీనివాస్




**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 10):** గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మండల అభివృద్ధి అధికారి ఎం సత్య శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలో గల వైడిపేట పంచాయితీ మర్రిపాలెం గ్రామంలో పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ తడి చెత్త- పొడి చెత్త వేరుచేసి గ్రీన్ అంబాసిడర్లుకు అందజేయాలని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో గల ప్రజలందరూ తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నందిపల్లి బుజ్జి,అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కావడం లేదు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

జగన్‌కు పి.పి.పి. అంటే ప్రైవేట్ అనిపిస్తోంది




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 10 :**రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరంగా మార్చుతున్నారనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపణలను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఖం డించారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనం లోనే కొనసాగుతాయని, పి.పి.పి. పబ్లిక్ ప్రైవే ట్ పార్ట్‌నర్‌షిప్ విధానం అంటే ప్రైవేటీకరణ కాదని స్పష్టం చేశారు.శుక్రవారం సీతంపేటలోని జనసే న పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ "జగన్‌కు పి.పి.పి. అంటే ప్రైవేట్ అనిపిస్తోంది. ఆయన ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తు న్నారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలకు జగన్ ప్రభుత్వం ఎంత నిధులు కేటాయించిందో చెప్పలేరు. పి.పి.పి. మోడల్ వల్ల నాణ్యమైన వైద్యసేవలు లభిస్తాయి. పేద విద్యార్థులకు మె డికల్ చదువులపై మంచి అవకాశాలు ఉంటా యి. 33 సంవత్సరాల తర్వాత ఈ కాలేజీలు తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయి" అని వివరించారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృ ద్ధి సంక్షేమాల ద్వారానే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. మరో 15 సంవత్స రాలు కూటమి పాలన కొనసాగితే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. మెడికల్ కాలేజీల సీట్లు తగ్గించలేదు, ఉన్న జీవో యథా తథంగానే ఉంది. జగన్ ప్రజలను మోసం చేయ డానికి మాత్రమే రోడ్లపైకి వచ్చారు అని విమర్శిం చారు.జగన్ గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదని విమ ర్శిస్తూ, ఆయన కాలేజీలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడటం ఆయనకు సరిగ్గా సరిపోదు. ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధానమంత్రి మోడీతో మాట్లా డి స్టీల్ ప్లాంట్‌ను కాపాడారు. కేంద్రం నుంచి రూ.11,400 కోట్లు విడుదలయ్యాయి అని తెలిపారు.జగన్ రాజకీయ లాభం కోసం అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని, ఆయనలో మార్పు రాకపోతే భవిష్యత్తులో ఒక్క అంకెల సీట్లు కూడా రావని వ్యాఖ్యానించారు. "గత ఐదేళ్లలో జగన్ పాలన రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. పెట్టుబడిదారులు రావడానికి భయప డుతున్నారు. గ్రానైట్ మాఫియా లెక్కలు దోపిడీ చేశారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా జీవిస్తు న్నారు అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ వసంత లక్ష్మీ, కార్పొరేటర్లు కందుల నాగరాజు, మాసిపోగు రాజు, అక్కిరెడ్డి జగదీశ్, సౌత్ ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రైవేటీకరణ బూటకం





- వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం
- విజయవంతం చేయాలని వాసుపల్లి పిలుపు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 10:**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ నిర్ణయాన్ని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజ కవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఉద్యమంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన 'కోటి సంత కాల సేకరణ కార్యక్రమం'లిను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.శుక్రవారం ఆశీలమెట్ట కార్యాలయంలో జరిగిన సమావేశం లో దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి ప్రజా ఉద్యమానికి సంబంధించిన పోస్టర్ ను వాసుపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మరియు మధ్యతర గతి విద్యార్థులు డాక్టర్లు కావాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఆ మంచి కార్యక్రమా లను అడ్డుకోవడమే చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వ ఉద్దేశమని ఆరోపిం చారు. ప్రజా సంక్షేమాన్ని కూల్చే ప్రయత్నంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వాసుపల్లి"చంద్రబాబు బూటకం"గా వ్యాఖ్యానించారు. "జగనన్న చేసిన అభివృద్ధి ప్రజల కళ్లకు కనపడకూడదనే కుతంత్రంతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోం ది" అని ఆయన మండిపడ్డారు.

అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 22 వరకు రచ్చబండల్లో సంతకాల సేకరణ, అక్టోబర్ 22 నుంచి నియోజకవర్గ కేంద్రాలలో ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23న సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తారని తెలిపారు. అనంతరం గవర్నర్‌కు కోటి సంతకా ల పత్రాలను సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తా మని ఆయన వివరించారు.ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు అని వాసుపల్లి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్య క్షులు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాను విద్యలో అగ్రపథంలో నడిపించుటకే శిక్షణ కార్యక్రమాలు

- శిక్షణ కార్యక్రమాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి.
- తరల్ శిక్షణ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి.
- అల్లూరి జిల్లావ్యాప్తంగా భవనాలు లేని 373 పాఠశాలలకు 45 కోట్లు మంజూరు.
- సమగ్ర శిక్ష పాడేరు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.**మండలంలో గల ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాలలో జరుగుతున్న రెండవ విడత "తరల్ "శిక్షణ కార్యక్రమానికి సమగ్ర శిక్ష పాడేరు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లాను అగ్ర పదములో నడిపించుటకు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచుటకు "తరాల్" శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థుల యొక్క లెర్నింగ్ లెవెల్స్ పెంపుదలకు శిక్షణ కార్యక్రమం ఉపయోగ పడుతుందని, విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్స్ అందజేశామని చెప్పారు. గత 10వ తరగతి పరీక్షల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో తరల్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఈ శిక్షణ కార్యక్రమం పిల్లలకు ఉపయోగపడుతుందని, వచ్చే విద్యా సంవత్సరంలో గ్రౌండ్ లెవెల్ లో విద్యార్థులకు నేర్పించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో 39 హాస్టల్లో ప్రపోజల్స్ పెట్టగా 33 హాస్టల్లో మంజూరు చేశారన్నారు. అల్లూరి జిల్లాలో 373 పాఠశాల భవనములు లేవని, కలెక్టర్ చొరవతో ఎక్కడ కూడ భవనములు లేకుండా పాఠశాలలు ఉండకూడదని ఉద్దేశంతో 45 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పివిటిజి గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 34 హాస్టలు మంజూరు అయిందని, దీనికి 170 కోట్లు ప్రాజెక్టు మంజూరు చేశారన్నారు. కేజీబీవీలో 18 బిల్డింగులు మంజూరు అయిందని, 33 న్యూ ప్రైమరీ బిల్డింగ్స్ మంజూరయిందన్నారు. పిఎఫ్ ఎంఎస్ గ్రాంట్స్ అన్ని పాఠశాలలలో విడుదల చేయించామని, అన్ని స్కూల్ కాంప్లెక్స్ లకు లక్ష రూపాయలు గ్రాంటు మంజూరు చేయించామన్నారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ లు మంజూరు చేశామని, అరకువేలిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటిగా ప్రారంభించామన్నారు. జోలాపుట్ లో ఎన్నో సంవత్సరాల నుండి శిధిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో నూతనంగా 200మంది విద్యార్థులుకు సరిపడ బిల్డింగ్ ను మంజూరు చేసామన్నారు. ప్రతీ మండలంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ఎన్ సిసి యూనిట్ ఏర్పాటుకు కలెక్టర్ ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపించారన్నారు. ఎన్ సి సిలో ఎ బి సి సర్టిఫికెట్ లు ఇస్తారని, ఎన్ సిసిలో సి సర్టిఫికెట్ ఉంటే ఎయిర్ పోర్స్ లో, డిఫెన్స్, ఆర్మీ లో పరీక్షలు రాయకుండానే ఉద్యోగం వస్తుందన్నారు. గిరిజన విద్యార్థులు ప్లాన్ ఏరియా వారి కంటే చాలా దృఢంగా ఉంటారని, అందుకే ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్సె లో తొందరగా ఉద్యోగం వస్తుందన్నారు. అల్లూరి జిల్లాకు ప్రత్యేక "ఎన్ సిసి ట్రైబల్ బేటాలియన్ "ఏర్పాటు కు కలెక్టర్ ద్వారా ప్రతీ పాదనలు పంపించారన్నారు. అదేవిదంగా ప్రతీ మండలానికి "మండల్ రిసోర్స్ సెంటర్ "(ఎం ఆర్ సి) కు 55 లక్షలు మంజూరు కు కలెక్టర్ ద్వారా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, అమరావతి వారికి ప్రతిపాదనలు పంపించామన్నారు. గిరిజన విద్యార్థులకు ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలాలు అందివ్వాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు మహాలక్ష్మయ, తులసి, స్కూల్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 14న ఏపీఎస్ఈబీ ఉద్యోగుల సహకార పరపతి సంఘం సమావేశం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:**ఏపీఎస్ఈబీ (ఆంధ్రప్రదేశ్ పవర్ సిటీ ఎలక్ట్రిసిటీ బోర్డు) ఉద్యోగుల సహకార పరపతి సంఘం సమావేశం ఈ నెల 14న గాజువాకలోని సంఘం కార్యాలయంలో నిర్వహించబడనుంది.సహకార పరపతి సంఘం కార్యదర్శి ఎం.వాసుదేవరావు ఈ అంశాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, ఈ సమావేశం ప్రత్యేకంగా మహాజన సభగా జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పి.ఈశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న అన్ని విద్యుత్తు ఉద్యోగులు ఈ మహాజన సభకు హాజరుకావాలని ఎం.వాసుదేవరావు గారు అభ్యర్థించారు.ఈ సమావేశం, విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు, వారి సంక్షేమం మరియు సంఘాల పనితీరును అభివృద్ధి చేసేందుకు కీలకమైనదిగా భావిస్తున్నారు.

## చెండా ఏలీయా సంస్కరణ సభను జయప్రదం చేయాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 10:**ఈ నెల 12 వ తేదీనపాడేరులో జరుగుతున్న కీర్తిశేషులు డాక్టర్ చెండా ఏలీయా యొక్క సంస్కరణ సభను జయప్రదం చెయ్యాలని అఖిలపక్ష నాయకులు కోరారు, శుక్రవారం చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండల లో విస్తృత ప్రచారం చేశారు.అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి సంస్కరణ సభను విజయవంతం చెయ్యాలనీ ఆదివాసుల ఐక్యతను చాటాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ అఖిలపక్ష నేతలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పదిమందికి కంటి వైద్య శస్త్ర చికిత్సలు.

ఉచిత కంటి వైద్యశాస్త్ర చికిత్సలు. నిర్వహించిన నైస్ స్వచ్ఛంద సంస్థ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్.




**పెన్ పవర్,అక్టోబర్ 10:**నైస్ ఫౌండేషన్ మరియు ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా అక్టోబర్ 4 శనివారంన ఉచిత కంటి కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 41 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించి తొలివిడతగా పదిమందికి విజయవంతంగా ఉచిత కంటి శస్త్ర చికిత్స పూర్తి చేశారు. నైస్ స్వచ్ఛంద సంస్థ పి ఓ జగన్నాథ్ రావు తెలిపారు ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారి కుటుంబ సభ్యులు నైస్ ఫౌండేషన్ కు మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు కృతజ్ఞతలు తెలిపారు. నైస్ స్వచ్ఛంద సంస్థ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు అనేకం నిర్వహిస్తామని సేవింగ్ లైవ్ అనే. లక్ష్యంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పిఓ జగన్నాథ్ రావు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ తీరును ఎండగట్టిన వైసిపి

**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 10**

ప్రభుత్వం నిర్మించిన వైద్య కళాశాలలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అన్యాయం పలువురు మేధావులు రాజకీయవేత్తలు విపక్ష పార్టీలు వ్యాఖ్యానిస్తున్నారు. గాజువాక నియోజక వర్గం పరిశీలకులు తైనాల విజయ కుమార్.. గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో.

మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి విశాఖ టూర్ విజయ వంతం కావడంతో అంతర్మాదనం తెలుగుదేశం పార్టీలో మొదలైంది అన్నారు.

ఎయిర్ పోర్ట్ నుండి నర్సీపట్నం వరకు మార్గ మధ్యలో వై ఎస్ జగన్ కు నీరజనాలు పట్టిన ప్రజలు ఆనందం వ్యక్తం చేసిన వైసిపి కేడర్.

వై సి పి అధికారంలో 17 కళాశాలలకు అనుమతులు రాగా 7 కళాశాలలు పూర్తి అయ్యాయని,టీడీపీ ప్రభుత్వం వైద్య కళాశాలలు నిర్మాణం జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు విమర్శించారు.

స్పీకర్ అయ్యన్న పాత్రుడు మెడికల్ కళాశాల నిర్మించలేదని ఛాలెంజ్ చేసినందుకు, మాకవర పాలెం వచ్చి మెడికల్ కళాశాల ను దానికి సంబందించిన జీవో కాపీని చూపించిన వై ఎస్ జగన్ దిక్కుతోచని స్థితిలో మిన్నకుండిపోయిన టిడిపి శ్రేణులు.

గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపిన వై సి పి ప్రభుత్వం అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దిక్షా శిభిరాన్ని తొలగించిన కూటమి ప్రభుత్వం మిన్న కుండటం గమనార్హం అన్నారు. ఉద్యోగులను బయ భ్రాంతులకు గురిచేస్తున్న స్టీల్ యాజమాన్యం పై చర్యలు లేవా అని ఎద్దేవా చేశారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎం పి లు చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు

సమావేశం లో పాల్గొన్న గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, పరదేశీ, పల్లా చిన తల్లి, పూర్ణనంద శర్మ,నాయకులు, అభిమానులు... పాల్గొన్నారు.



# రింతాడలో మొరాయించిన భద్రాచలం బస్సు

**ప్రయాణికులు ఇక్కట్లు- సాంకేతిక లోపం కారణంగా నిలిచిన వాహనం.**

**నర్సీపట్నం డిపో బస్సు ఏర్పాటు చేసిన అధికారులు.**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ అక్టోబర్ 10:**విశాఖపట్నం నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు గూడెం కొత్త వీధి మండలం రింతాడ సమీపంలో మొరయించి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.విశాఖపట్నం-నర్సీపట్నం-చింతపల్లి-గూడెం కొత్త వీధి-సీలేరు-డొంకరాయి-మోతుగూడెం మీదుగా భద్రాచలం వెళ్లే ఆర్టీసీ బస్సు (ఏపీ31జడ్0340) రింతాడ గ్రామ పరిసరాల్లో సాంకేతిక లోపం రావడంతో మధ్య రోడ్డుపై నిలిచిపోయింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు గమ్యస్థానానికి వెళ్లే మార్గం లేక ఇబ్బందిపడ్డారు. ఆర్టీసీ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే నర్సీపట్నం డిపో అధికారులు తక్షణ చర్యలు తీసుకున్నారు. చింతపల్లి టూ స్టాప్ బస్సును రింతాడకు పంపి, చిక్కుకుపోయిన ప్రయాణికులను భద్రాచలం వైపు తరలించారు. స్థానికులు మాట్లాడుతూ ఈ మార్గంలో తరచుగా బస్సులు సాంకేతిక లోపాలతో నిలిచిపోవడం సాధారణమైందని, అటవీ ప్రాంతం కావడంతో వాహన సదుపాయాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రత కోసం వాహనాల సాంకేతిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని వారు ఆర్టీసీ అధికారులను కోరారు.



# టిఏఆర్ఎల్ శిక్షణా తరగతులను పరిశీలించిన డీఈవో బ్రహ్మాజీ



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల జిటిడబ్ల్యు ఏ హెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న రెండవ సెల్ఫ్ టి ఎ ఆర్ ఎల్( టీచింగ్ అట్ రైట్ లెవెల్) శిక్షణను శుక్రవారం డీఈవో బ్రహ్మాజీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో బ్రహ్మాజీ మాట్లాడుతూ విద్యార్థుల పురోగతికి ఈ ప్రోగ్రాం ఎంతగానో దోహదపడుతుందని ఇక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో తప్పనిసరిగా అమలు జరపాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు సిఆర్పిలు మరియు డిఆర్పిలు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయుల ఆన్లైన్ హాజరు సక్రమంగా జరగటం లేదని అందుకు సరైన పర్యవేక్షణ చేయటం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారిపై అగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అరబీరులో పిడుగుపాటుకు గురై 6మూగజీవాలు మృతి

- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధిత కుటుంబాలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 18.** మండల పరిధిలోగల మాకవరం పంచాయతీ, అరబీరు గ్రామంలో గిరిజన రైతులకు చెందిన పశువులు మేతకు తీసుకు వెళ్లి ఇంటికి తిరిగి తెచ్చే సమయంలో పిడుగుపాటుకు గురై ఆరు మూగ జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామానికి చెందిన గిరిజన రైతులు గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో మేతకు తీసుకుని వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పశువుల మందపై ఒక్కసారిగా పిడుగు పడటంతో కిరసాని జయరాం అని రైతుకు చెందిన దూకిటెద్దులు, లవూరు సీతారం, లవూరు బలరాం అనే రైతులకు చెందిన ఒక్కొక్కటి మృతి చెందిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులను పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే..





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 10.పెన్ పవర్.** కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పచ్చకామెర్లు బారిన పడి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుచున్న విద్యార్థులును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శుక్రవారం నాడు పరామర్శించారు.కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుకున్నారు.అలాగే కేజీహెచ్ సీనియర్ వైద్యులు ఐ.వాణికు మరియు వైద్యులను అడిగి బాలికల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యార్థులు త్వరగా కోలుకునే విధంగా ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలుతో పాటు మెరుగైన వైద్యం అందుతుందని బాలికలకు ఎలాంటి ఇబ్బంది లేదని త్వరలోనే విద్యార్థినులందరూ కూడా కోలుకుంటారని ఆమె తెలిపారు.శుక్రవారం కేజీహెచ్ నుండి పదిమంది విద్యార్థులను డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.ఈ పరామర్శలో ఎమ్మెల్యేతో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు,బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు నిమ్మక సింహాచలం. గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,జనసేన కొమరాడ మండల కన్వీనర్ తెంటు శ్రీకర్,గరుగుబిల్లి జనసేన మండల కన్వీనర్ బోను శివ,కూటమి నాయకులు శంకర్,అనంత్,రవి,శేఖర్, శంకరరావు,గోపాలకృష్ణ, హితేష్ కుమార్,సుందర్ రావు తదితరులు ఉన్నారు.

## ఎస్సై అప్పలసూరికి ఘనంగా వీడ్కోలు



- ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యత కత్తి మీద సాము లాంటిది
- సీఐ వరప్రసాద్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:** ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యత కత్తి మీద సాము వంటి పరిస్థితి అని ఎటువంటి కష్టమైన పరిస్థితుల్లో కూడా ఆందోళన లేకుండా ఉద్యోగ బాధ్యతలను నెరవేర్చడం ఒక పోలీస్ శాఖకు చెందుతుందని జీకే విధి సీఐ వరప్రసాద్ అన్నారు. గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఎస్ఐ అప్పలసూరి ని అభినందిస్తూ ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడారు ఎస్సై అప్పలసూరి చిత్తశుద్ధితో ఎటువంటి రిమార్కులు లేకుండా ప్రజలతోనూ అధికారులతోనూ మంచి సంబంధాలు పెంచుకొని తమ బాధ్యతను పూర్తి చేశారని ఆయన ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించి గూడెం కొత్త వీధిలో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎస్సై అప్పలసూరి మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాల పాటు గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా సేవలు అందించటం చాలా సంతృప్తికరంగా ఉంది అని ఈ సమయంలో నాకు అందించిన ఆఫీసర్ల సహకారం నాకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. సీఐ యొక్క దిశ నిర్దేశం ప్రకారం నేను నా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించగలిగాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎస్సై కే సురేష్, సీలేరు ఎస్సై రవీంద్ర, మరియు సిఆర్పిఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యపేటలో డయేరియా పరిస్థితులు పరిశీలించిన కే.జీ.హెచ్. వైద్య బృందం



**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 10 :**పద్మనాభం మండలంలోని నేరెళ్ల వలస పంచా యతీ పరిధిలోని కొయ్యపేట గ్రామంలో ఇటీవల నమోదైన డయేరియా కేసుల నేపథ్యంలో, విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యుల రాపిడ్ రెస్పాన్స్ బృందం శుక్రవారం గ్రామాన్ని సందర్శించింది.జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ జగదీశ్వరరావు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం డాక్టర్ ఎం. ఫాతిమా, మైక్రో బయాలజీ విభాగం డాక్టర్ శిరీషమిల్, జిల్లా ఎపిడమిక్ సెల్ ఇన్‌చార్జ్ నారాయణరావు నేతృత్వంలో బృందం గ్రామంలో డయేరియా బారిన పడిన రోగులను కలసి వారి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు.వైద్యులు గ్రామంలోని తాగునీటి వనరులు, పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలించి, వ్యాధి వ్యాప్తి కారణాలపై అధ్యయనం చేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్శన కార్యక్రమం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లీలా ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాలలో మానసిక ఆరోగ్యం - ఒత్తిడి నియంత్రణపై అవగాహన కార్యక్రమం






**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 10**

పారిశ్రామిక ప్రాంతం దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఆరోగ్యం ఒత్తిడి నియంత్రణపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవి గణపతి సైకాలజిస్ట్ చేంజ్ మేకర్ మరియు సామాజిక కార్యకర్త మహిళ పీఎస్ అండ్ విన్సెంట్ విశాఖపట్నం హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేగవంతమైన జీవనశైలిలో విద్యార్థులు మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం ఎంత అవసరమన్నారు. ఒత్తిడి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైనప్పటికీ దానిని సక్రమంగా నియంత్రించుకోగలిగితే ఆరోగ్యం ,విద్య ప్రగతి రెండిటిలోనూ మంచి ఫలితాలు సాధించవచ్చానన్నారు. విద్యార్థులు తమ భావోద్వేగాలను అర్థం చేసుకోవడం నిత్యజీవితంలో ధ్యానం క్రమబద్ధమైన వ్యాయామం మరియు సానుకూల ఆలోచన దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల మానసిక సమతుల్యతకు ఎంతో మేలు చేస్తాయని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ అవగా అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ప్రశ్నోత్తరల సెషన్ లో చురుగ్గా పాల్గొన్నారు. మానసిక ప్రశాంతతకు సూచనలు సలహాలు ఈ అవగాహన సదస్సు ద్వారా తమకు లభించాయని విద్యార్థులు అన్నారు. రెక్టర్ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలుగుతారని. నిపుణుల సలహాలు సూచనలు ప్రేరణాత్మకంగా ఉంటాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహించాయి .ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యా వాలంటరీలను కళాశాల అభినందించింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వచ్ఛభారత్ కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అప్పర్ సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచేందుకు, కళాశాల పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి. శంకర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపకులు హాజరయ్యారు.ప్రిన్సిపాల్ వి. శంకర్ రావు మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిసరాల పట్ల అవగాహన పెంచుకొని, శుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి" అని అభిప్రాయపడ్డారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు జీవీఎల్ కు ప్రత్యేక ఆహ్వానం



**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 10:**పారిశ్రామిక ప్రాంతం చినగంట్యాడ జగ్గు జంక్షన్ దరి అమరావతి పార్కులో అక్టోబర్ 12 ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరగబోయే ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలకి అతిథిగా పాల్గొనవలసిందిగా మాజీ ఎంపి జీవీఎల్ కి విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానం పత్రం ప బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు , బాటా శ్రీను, గూటూరు శంకరరావు, బొత్స దిలీప్ కుమార్, నాగేశ్వరరావు, రంగనాయకులు అందజేశారు .

# బాణాసంచా అమ్మకంపై లైసెన్సులు తప్పనిసరి

- జనసంచారం లేని ప్రదేశాలలో మందు గుండు సామాగ్రి ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రమాదాలు జరగకుండా వ్యాపారస్తులదే బాధ్యత.
- నిబంధనలు పాటించక పోతే చర్యలు తప్పవు.
- ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 10.** మండల వ్యాప్తంగా దీపావళి పండగ సందర్భంలో బాణాసంచా మందు గుండు సామాగ్రి అమ్మే వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి, మండల కేంద్రానికి దూరంగా కట్టుదిట్టమైన భద్రతల మధ్య వ్యాపారం చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తప్పని ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మందు గుండు వ్యాపరస్తులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అనుమతులు తీసుకుని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని అన్నారు. బాణసంచా, మందు గుండు సామగ్రి తయారు చేసేవారు ఫార్మ్ 20 ప్రకారం అన్ని అనుమతులు తీసుకోవాలన్నారు. మందుగుండు సామగ్రి అమ్మాలని అనుకునే వారు సంబంధిత శాఖల నుండి అనుమతి పత్రాలు తీసుకొని తయారీ కేంద్రాలు, నిలువ ఉంచే ప్రదేశాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. అన్ని ముందస్తు జాగ్రత్తలు, సేఫ్టీ మెజర్మెంట్స్ తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులను తయారీ, విక్రయ కేంద్రాలు వద్ద ఉండరాదని, విక్రయ కేంద్రాలు వద్ద ఒకవేళ ప్రమాదం సంభవిస్తే దానిని నిలువరించేందుకు అన్ని జాగ్రత్తలు ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఉదాహరణకు ఇసుక, మంచినీరు. లైసెన్స్ ఉన్నవారు లైసెన్స్ లేని వారికి మందు గుండు సామగ్రి విక్రయిస్తే అక్కడ ఏమైనా ప్రమాదం సంభవిస్తే పూర్తి బాధ్యత ఆ సామగ్రి అమ్మినవారు బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీపావళి పండుగ చేసే ప్రజలందరూ కూడ మందుగుండు సామగ్రి వినియోగించే సమయంలో పూరి గుడెసెలు సమీపంలో పేల్చరాదని, మద్యం సేవించి వినియోగించరాదన్నారు. చిన్న పిల్లలకు ప్రమాదకరమైన మందుగుండు అప్పగించరాదని,
ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 100, 102, 108 వంటి అత్యవసర సర్వీస్ లకు ఫోన్ చేయాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# కేజీబీవీ కృష్ణాపురంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం





**పద్మనాభం,పెన్ పవర్,అక్టోబర్ 10** :పద్మనాభం మండలంలోని కృష్ణాపురం పంచాయతీ పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో మానసిక ఆరోగ్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఎస్.ఎస్.ఏ. నుంచి విడుదల చేసిన మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞను విద్యార్థులందరితో చేయించా రు. అదేవిధంగా మొబైల్ వ్యసనాన్ని ఎలా అధి గమించాలి అనే అంశంపై విద్యార్థులు చక్కని స్కిట్ ప్రదర్శించారు. డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ శ్రీమతి కృష్ణవేణి విద్యార్థులతో మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య ప్రాధాన్యత, ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు, సానుకూల ఆలోచనల అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది మరి యు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించిన వివోఏ




**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, దామనాపల్లి పంచాయతీ లోని సిగునాపల్లి గ్రామంలో, వివో ఏ జూర్రా సుజాత డ్వాక్రా మహిళలకు "సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ద్వారా జీఎస్టీ విధానం మరియు వినియోగదారులకు అందించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా జీఎస్టీ అమలులో ప్రజలకు జరిగే సేవింగ్స్ ను సులభంగా వివరించడం, ఎలా వినియోగదారులు సరైన రీతిలో జీఎస్టీ ప్రయోజనాలను పొందగలరో అందరి దృష్టికి తీసుకొచ్చేలా సాగింది."సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" కార్యక్రమం యొక్క లక్ష్యం, జీఎస్టీ ద్వారా వినియోగదారులపై పడే బరువును తగ్గించడం, వారు మరింత సంతృప్తికరమైన సేవలు పొందగలగడం, అలాగే డ్వాక్రా మహిళల్ని ఈ విధానానికి అవగాహన కల్పించి, వారి జీవితాల్లో ఆర్థిక ప్రయోజనాలను అందించడం. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొని, జీఎస్టీని ఉపయోగించుకోవడం ద్వారా పొందగలిగే మా సొమ్ము మరియు సేవింగ్ లాభాలపై చర్చించారు.

# అభ్యసన సామర్థ్యాలు పెంపుకై కృత్యాధార బోధన





- తరల్ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది.
- మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు10.** తరల్ శిక్షణా తరగతులలో భాగంగా రెండవ విడతలో రెండవ రోజు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల బాలురు 2 పాఠశాలలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ..
తరల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గణితంలో సులభ పద్ధతిలో బోధన, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఆటపాటలతోనూ, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించడం వలన విద్యార్థులు ఆసక్తిగా పాల్గొంటారన్నారు. తెలుగులో అభినయ గేయాలు, ఆటపాటలు, కథలు చెప్పడం, కృత్యాలు చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించవచ్చని ఎస్ఆర్పీలు ఉప్పే మహా లక్ష్మయ్య, తులసిలక్ష్మి శిక్షణ కార్యక్రమంలో వెల్లడించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. అనేక కృత్యాలను, ఆటపాటలను, అభినయ గేయాలను ఆడిస్తూ, బోధనలో మెలకువలను తెలియజేస్తూ శిక్షణార్థులను ఎంతగానో ఆకట్టుకున్నారని విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి, త్రినాథ్ లు ఎస్ఆర్పిలను ప్రశంసించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నిటిని పాఠశాలలో తూచా తప్పకుండా అమలు చేయాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కోరారు.

# బీసీ బాయ్స్ హాస్టల్‌లో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ





**భోజన నాణ్యత, వసతులపై సూచనలు**

**పద్మనాభం, పెన్ పవర్ అక్టోబర్ 10 :** పద్మనాభం మండలంలోని బీసీ బాయ్స్ హాస్టల్‌లో తహసీల్దార్ కె. ఆనందరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, వసతులు, ఆరోగ్య పరిస్థితులను ఆయన సమీక్షించారు.
హాస్టల్ కిచెన్‌లో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్, పిల్లలకు మరింత నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థుల చదువు, ఆరోగ్యం, వసతి సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.
ప్రస్తుతం హాస్టల్‌లో 63 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్శనలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి. శ్యామల గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూలగడ హౌసింగ్ కాలనీలో అంగన్వాడీ ఆధునీకరణకు శంకుస్థాపన

కోరమాండల్ సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో రూ.8 లక్షల వ్యయం





**ములగాడ,పెన్ పవర్, అక్టోబర్ 10** :పశ్చిమ నియోజకవర్గంలోని జీవీఎంసీ 59వ వార్డు మూలగడ హౌసింగ్ కాలనీలోని అంగ న్వాడీ కేంద్రాన్ని ఆధునికీకరించేందుకు, వంటగ ది నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ 59వ వార్డు అధ్యక్షుడు పుర్రె సురేష్ పాల్గొన్నారు. కోరమాండల్ సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో సుమారు రూ. 8 లక్షల వ్యయంతో ఈ అంగన్వాడీ అభివృద్ధి పనులు చేపడుతున్నా రు. ఈ సందర్భంగా పుర్రె సురేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల అభివృద్ధి, గర్భిణీ స్త్రీల పోషణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహ కరించిన కోరమాండల్ యాజమాన్యానికి మరి యు స్థానిక శాసనసభ్యులు గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కోరమాండల్ సంస్థ సిఎస్ఆర్ మేనేజర్ వెంకటరమణ,మహిళా సిబ్బంది అమృత, అఖిల, నిహారిక,మౌనికలు పాల్గొన్నారు.

# విఎంఆర్‌డిఏ పార్కుల గార్డెన్ కార్మికుల తొలగింపు రద్దు చేయాలి సి.ఐ.టి.యు.డిమాండ్

అక్కయ్యపాలెం డి.సి.ఎల్.కార్యాలయం వద్ద ధర్నా




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 10** :విఎంఆర్‌డిఏ పరిధిలోని పార్కుల్లో అక్రమంగా తొలగించిన గార్డెన్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అక్కయ్యపాలెం వద్ద ఉన్న డిసిఎల్ కార్యాలయం ఎదుట విఎంఆర్‌డిఏ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. కృష్ణారావు మాట్లాడుతూ, సెంట్రల్‌పార్క్, కైలాసగిరి, ఉడా పార్క్, తెన్నేటి పార్కులలో ఏళ్లుగా పనిచేస్తున్న గార్డెన్ కార్మికులను డిఎఫ్ఓ అధికారి అన్యాయంగా తొలగించారని తెలిపారు. మొత్తం 7 సొసైటీల్లో 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి ఇప్పటివరకు కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్న 18 మంది కార్మికులను ఎటువంటి నోటీసు లేకుండా తొలగించడం అత్యంత అన్యాయం. 11 మందిని వయస్సు కారణంగా, మరో 7 మందిని సెలవులు పెట్టారన్న పేరుతో తొలగించడం సిగ్గుచేటు" అని కృష్ణారావు విమర్శించారు.
గార్డెన్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్, రిట్రెంచ్‌మెంట్, గ్రాట్యుటీ వంటి చట్టబద్ధ హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిసిఎల్ అధికారిని సిఐటియు డిమాండ్ చేసింది.
ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సిహెచ్. దుర్గఅప్పారావు, సింహాద్రి, రాంబాబు, శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ బాణాసంచా తయారీ కేంద్రాన్ని తనిఖీ..

**తాసిల్దార్ సుస్వాగతం, సిఐ, ఎస్సై..**

**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 10:** మండల కేంద్రమైన కోరుకొండ బాణాసంచా తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం సీఐ సత్య కిషోర్,ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలు ఇటువంటి పేలుడు పదార్థాలు కానీ తయారీ గాని చేపట్టడం లేదని సిఐ సత్య కిషోర్ తెలియజేశారు.
కోరుకొండలో ఉన్న షాపు లైసెన్స్ టైం గడువు అయిపోయిందని అక్రమంగా ఎవరైనా తయారు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి ఐ అన్నారు.



# సమస్యలు పరిష్కరించకపోతే ఐటిడిఏ ముట్టడిస్తాం



- రహదారులు వంతెనలు నిర్మాణం చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం.
- లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.** ఐటిడిఎలో జరిగిన ప్రజా సమస్య పరిష్కారం వేదికలో బుంగాపుట్టు పీఆర్ రోడ్డు నుండి చుట్టుగొంది వరకు మంజూరు అయిన పీఎం జన్ మన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలని ఐటీడీఏలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ వీ అభిషేక్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించినట్లు లక్ష్మీపురం పంచాయితి సర్పంచ్ కొర్ర త్రినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం పాత వీధిలో రహదారి, వంతెన మంజూరు చేయాలని, అర్లాయిపుట్ జంక్షన్ నుండి బొక్కాయిగూడ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని, లక్ష్మీపురం, బుంగపుట్టు సచివాలయం భవన నిర్మాణం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ వినతి పత్రం సమర్పించమన్నారు. దీనిపై స్పందించిన జేసి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశించారని అన్నారు. సమస్య పరిష్కారం చేయాలని గతంలో అనేక సార్లు స్పందనలో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓలకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కానీచో ప్రజలతో ఐటిడిఏ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వార్డు, పిసా సభ్యులు పి.చందర్ రావు, కె. గోపాల్, కె.రామ్మూర్తి, సురేష్ చైతాన్, పి.జట్టు,కె.అద్దు, కె.భాస్కర్, వి.భాస్కర్, మహేష్ తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్రిపడలో ఆది కర్మయోగి అభియాన్ గ్రామసభ

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనయే లక్ష్యం.
- పంచాయతీ సర్పంచ్ మండి బాబురావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.** మండల పరిధిలో గల పెదగూడ పంచాయతీ జర్రిపడ గ్రామంలో ఆదికర్మయోగి అభియాన్ గ్రామసభ నిర్వహించినట్లు పంచాయతీ సర్పంచ్ మండి బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు కొరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆది కర్మయోగి అభియాన్ ద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామసభల్లో చర్చించి గ్రామాల అభివృద్ధికి సుదీర్ఘ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ఈ గ్రామ సభలు ఎంతో దోహద పడుతుందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, రహదారులు, త్రాగునీరు సమస్యల వంటి పరిష్కారానికి నివేదికలు అధికారులకు సమర్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ఆది కర్మ యోగి అభియాన్ గ్రామసభ ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టీ గణపతి, కార్యదర్శి సింహాచలం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నిరాశ్రయుల సంక్షేమం కోసం అందరం కలిసి కృషి చేద్దాం




**అల్లిపురం పెన్ పవర్ అక్టోబర్ 10:** నిరాశ్రయుల సంక్షేమం కోసం అందరం కలిసి కృషి చేద్దామని దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

ప్రపంచ నిరాశ్రయ దినోత్సవం సందర్భంగా 32 వ వార్డులో జీవీఎంసీ, సిటీ పోలీస్, సివిల్ సొసైటీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ తన 32 వ వార్డులోనే మూడు షెల్టర్లు ఉన్నాయని చెప్పారు.

అందులో ఒకటి బీమ్ నగర్ లో ఉండగా, మరో రెండు టి ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో ఉన్నాయని చెప్పారు.

ప్రస్తుతం విశాఖ జనాభా 25 లక్షల గా ఉందన్నారు.

లక్ష మంది జనాభా కు ఒక షెల్టర్ ఉండాలని కానీ 25 లక్షల మంది జనాభా కు 7 షెల్టర్లు ఉండటం విచారకరమని తెలిపారు.

ఈ షెల్టర్ల నిర్వహణలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారం మరువలేనిది అని చెప్పారు. అలాగే విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ బెగ్గర్స్ లేని సిటీ కోసం ఆయన చేస్తున్న ప్రయత్నంలో భాగంగా సుమారు 200 మంది పైగా దగ్గర్ను తీసుకొచ్చి ఈ షల్టర్లలో పునరావాసం కల్పించాలని కొనియాడారు.

అయితే ఆడ మగ వాళ్లకు కలిపి ఒకే సెంటర్ నిర్వహించడం సరైనది కాదని అన్నారు.

జనాభా ప్రతిపాదికన షెల్టర్ల సంఖ్య ఇంకా పెంచాలని పేర్కొన్నారు.

ప్రస్తుతం భీమ్ నగర్ లో ఉన్న షెల్టర్ ను నిలిపివేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది అన్నారు. ఎంతోమందికి ఆశ్రయం కల్పిస్తున్న ఆ షెల్టర్ తొలగింపు విషయంలో మరొకసారి అధికారులు పునరాలోచించాలని తెలిపారు.

విశాఖపట్నంలో 2012 నుండి జీవీఎంసీ అలాగే ఏ యు టి డి సంస్థ కలసి స్థాపించిన డే నైట్ షెల్టర్లు అనేక మందికి పునరావాసం కల్పిస్తూ చాలా మందిని ఆదుకున్నాయన్నారు. 847 మంది మహిళలతో పాటు మొత్తం 309 మంది మానసిక రోగులు, అలాగే 7000 మంది వరకు నిరాశ్రయులు, ఒంటరి మహిళలు లబ్దిపొందారని వెల్లడించారు. ఈ పన్నెండు సంవత్సరాల సుధీర్ఘ ప్రయాణంలో జీవీఎంసీ, ఏయూటిడితో పాటు రిటైర్డ్ ఉద్యోగులుతో ఏర్పడిన వాకర్స్ క్లబ్స్ పెన్షనర్స్ క్లబ్స్ లయన్స్ క్లబ్స్ లాంటి చారిటీ సంస్థలు భోజనం, మందులు, పాత బట్టలు ఇచ్చి దాతలు ఇతోధికంగా సహకరించడం జరుగుతుందన్నారు.

ఇళ్ళ నుంచి తప్పిపోయి లేదా పారిపోయి వచ్చే కేసులను పరిష్కరించడంలో పోలీసులకు ఈ షెల్టర్స్ ప్రతిరోజూ ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే మానసిక రోగుల పునరావాసం కోసం పూణే కేంద్రంగా పనిచేస్తున్న శ్రధ ఫౌండేషన్ వారు రికవరీ అయిన మానసిక రోగులను ఏ యు టి డి షెల్టర్స్ నుండి తీసుకుని వెళ్లి బయట రాష్ట్రాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులకు అప్పగించడంలో గత 5 సంవత్సరాల నుండి వారు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. రోగగ్రస్తులకు సేవలందించడంలో కేజీహెచ్, టీబీ హాస్పిటల్స్ సహకరిస్తున్నాయని చెప్పారు. అలాగే మానసిక రోగుల వ్యాధి నయం చేయడంలో విశాఖ మానసిక వైద్యశాల డాక్టర్స్, సిబ్బంది కృషి చేస్తూ జీవీఎంసీ షెల్టర్స్ తో కలిసి పనిచేస్తున్నారన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం జరుపడానికి కారణం నగర ప్రజల భాగస్వామ్యంతో పాటు ఆయా ప్రభుత్వ శాఖలతో సమన్వయం సాధించటం తద్వారా నిరాశ్రయులకు మేము సైతం అండగా ఉన్నామనే భావన పెంపొందించడం కోసం జీవీఎంసీ, ప్రజాప్రతినిధులు నగర పోలీస్ శాఖ, చారిటి సంస్థలు, నగర పౌరులతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో అప్పారావు, సిపిఐ బుజ్జి, ఆది బాబు, కేదార్నాథ్, బద్రీనాథ్, ప్రగడ వాసు తదితరులు పాల్గొన్నారు.

# పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ,విద్యార్థులకు ఆర్థిక సహాయం

- ఈనెల 12న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పంపిణీ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10**

రాష్ట్రవ్యాప్తంగా గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ ,విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తెలిపారు. ఈనెల 12వ తేదీన సాయంత్రం స్థానిక త్యాగరాజ కళ్యాణమండపం లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నామన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 300 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సుమారు 10 లక్షలు రూపాయలు సుమారు 10 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధుల సహాయంతో నగదు బహుమతులు ఇస్తున్నామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ.10వేల రూపాయలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ.5000 రూపాయలు ప్రతిభ కనబరిచిన వారికి రూ. 3500 చొప్పున నగదు సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ అధ్యక్షులు గా సత్కార కార్యక్రమం చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వంలో శెట్టిబలిజ గౌడ కులాలకు చెందిన మంత్రు లైన బీసీ , జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆంధ్రప్రదేశ్ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి లకు, ఇతర ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్నట్లు సత్తి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి పందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఎమ్మెల్యేలు, కూటమి పార్టీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ ని విస్మరించడం గమనార్హం. సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా బీసీల సంక్షేమానికి ,అభివృద్ధికి కష్టపడి కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా మద్యం షాపుల్లో శెట్టిబలిజ గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కడియాల వీరభద్ర రావు, బుడ్డిగ రవి, బుడ్డిగ రాధ, దార అన్నవరం, మునిని బాబురావు, పీలా గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు మెరుగుపరచాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు





**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 9:** ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు మెరుగుపరిచే విధంగా విద్యాబోధన ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు.

మండలంలోని పనసల పాలెం క్లస్టర్లో రెండవ దఫా టర్ల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి ఫలితాలలో కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. టర్ల్ శిక్షణా కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జోగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరుకొండ-1 సచివాలయ కార్యాలయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సంతర్పణ..




**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 10:** కోరుకొండ సచివాలయం-1 కార్యాలయాన్ని ఐసిడిఎస్ కోరుకొండ ప్రాజెక్ట్ కార్యాలయానికి సంతర్పణ చేయటం పట్ల పలువురు గ్రామస్తులు, నాయకులు,ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గత ప్రభుత్వంలో కోరుకొండ గ్రామపంచాయతీ భవనం పైన సచివాలయం వన్ భవనాన్ని నిర్మించారు. రెండు భవనాలలోనూ పంచాయితీ,సచివాలయానికి సంబంధించినటువంటి సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పుడు గ్రామపంచాయతీ భవనంపై ఉన్నటువంటి సచివాలయం వన్ కార్యాలయంలోకి ఐసిడిఎస్ కోరుకొండ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని తరలించారు. ఒక ప్రభుత్వ కార్యాలయంలోకి మరో ప్రభుత్వ కార్యాలయం రావాలి అంటే స్పష్టమైనటువంటి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ వారి అనుమతి తప్పనిసరి .అలాంటిదేమీ లేకుండా చట్టవిరుద్ధంగా సచివాలయ కార్యాలయాన్ని అప్పగించడం తగదని కోరుకొండ గ్రామస్తులు అంటున్నారు.

## రహదారుల పునర్నిర్మాణ, మరమ్మతులకు నిధులు విడుదల .

చంద్రబాబు,పవన్ కు కృతజ్ఞతలు.



**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 10**

రౌతులపూడి మండలంలోని రహదారుల పునర్నిర్మాణ, మరమత్తుల అభివృద్ధికి నిధులు విడుదలపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల నాయకుల సమక్షంలో ములగపూడి గ్రామంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొంతమంది వక్తులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని కుంటిపరిచిందని తెలియజేశారు. ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని ఈ ప్రాధాన్యతే రహదారుల అభివృద్ధిని మండల నాయకులు అన్నారు. రౌతులపూడి శివాలయము నుండి శంఖవరం రహదారి మరమత్తుల 8.4 కిలోమీటర్ల రోడ్డు పునర్ నిర్మాణ పనులకు 3.4 లక్షలు (మూడు కోట్ల 40 లక్షలు), బలరాంపురం-ఏ మల్లవరం -ఎస్ అగ్రహారం రోడ్డు అభివృద్ధికి 3.5 లక్షలు (మూడు కోట్ల 50 లక్షలు) ప్రత్యేక నిధుల ద్వారా మంజూరు అయ్యాయని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గంటిమళ్ల రాజ్యలక్ష్మి సమావేశంలో తెలియపరిచారు. మండల అభివృద్ధికి రహదారులకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మండల ప్రజానీకం తరఫున మండల నాయకత్వం మీడియా సమావేశం ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన తమరాల సత్యనారాయణ ను మరోసారి మండల పార్టీ పగ్గాలు అప్పగించి బాధ్యతలు పెంచి ఆయనకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేసి, సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యిట్టంశెట్టి సూర్య భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు పైడిరాజు, బలరాంపురం బలరాంపురం ఎంపీటీసీ రవి, కత్తిపూడి సత్రం చైర్మన్ చంద్రమౌళి, ఎ మల్లవరం యువ నాయకులు గురునాథ్, కిల్లాడ వరహాలు, పసగడుగుల రమణ మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు యోగాపై అవగాహనా కార్యక్రమం




**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 10:**అన్నదేవరపేట గ్రామానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ 25వ పెళ్లి రోజును పురస్కరించుకొని గురువారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 50 మంది అన్నదేవరపేట ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు చికెన్ బిర్యాని ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా జంక్ ఫుడ్ వంటివి ఆరోగ్యానికి మంచిది కాదని, ప్రతీ ఒక్కరూ అలాంటి ఫుడ్ ని తీసుకోకూడదని ఈ సందర్భంగా సూచించారు. ప్రపంచ తపాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పొదుపుపై అవగాహన కోసం ఒక్కొక్కరికి ఒక కిడ్డీ బ్యాంక్, మనీ మేనేజ్మెంట్ కోసం పుస్తకం, పెన్ అందజేయడం జరిగింది. అలాగే హాస్టల్లో ప్రథమ చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్ అందజేయడం జరిగింది. అనంతరం యోగా, జీవనశైలిపై అవగాహన కల్పించి రాబోయే రోజుల్లో ఉచితంగా యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉండి వినోద్ కుమార్, బొర్రా సాయి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి

- పేదల పాలిట పెన్నిధి : ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ/తుని, పెన్ పవర్, అక్టోబర్ 10**:"ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయమైన సమాజం నిర్మించగలం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధించ వచ్చు" అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు.ఒక కుటుంబంలో ఎవరో ఒకరు అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని, అటువంటి సమయంలో ప్రజల బాధలను తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిజంగా పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు.ప్రభుత్వం ఎటువంటి రాజకీయ పక్షపాతాలు లేకుండా, మానవతా దృక్పథంతో బాధితులకు అవసరమైన వైద్య ఖర్చులను భరించేలా ఆర్థిక సహాయం అందిస్తోందని ఆయన తెలిపారు.ఈ సంకల్పానికి తోడుగా ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ, పేదలకు అండగా నిలుస్తున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సుతో నలుగురు బాధితులకు మొత్తం రూ.13,52,134 విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ు 'మీ కుటుంబాన్ని పెద్ద కొడుకుగా నేను ఆదుకుంటాను' అనే వాక్యానికి తగ్గట్టుగా ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ప్రతి ప్రాణం విలువైనదే" అనే సంకల్పాన్ని మరోసారి బలంగా చాటిందని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుని శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ యనమల దివ్య, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఐజీ అశోక్ కుమార్ సంతృప్తి

- భక్తి పూర్వంగా సిద్ధమైన వాడపల్లి, భద్రతా కట్టుదిట్టతతో ముస్తాబు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 10:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తి ఉత్సాహం, భద్రతా బలోపేతం,ఆధునిక సౌకర్యాల సమన్వయంతో వాడపల్లి ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాయి.ఈ నేపథ్యంలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ ఐపీఎస్ శుక్రవారం వాడపల్లిని సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై రాము, వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఐజీ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే వాడపల్లి ఆలయం మరింత అభివృద్ధి చెందింది. మాడవీధులు విస్తరించడంతో భక్తులకు మరింత సౌలభ్యం ఏర్పడింది. దక్షిణ, ఉత్తర సింహ ద్వారాల విస్తరణతో దర్శన మార్గాలు విస్తరించాయి. ఈ మార్పులు ఆలయ నిర్వహణలో విజ్ఞతను ప్రతిబింబిస్తున్నాయి," అని అభిప్రాయపడ్డారు.

# ఏలేరు ప్రాజెక్టుకు రక్షకుడుగా ఒకే ఒక్కడు.

## క్రూర జంతువులు, విష సర్పాలు, విష కీటకాలు భయంతో బిక్కు బిక్కు మంటూ...





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 10:** ఏలేరు ప్రాజెక్ట్ కు రక్షకుడుగా ఒకే ఒక్కడు విధులు నిర్వహిస్తుండడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. అటవీ ప్రాంతంలో, చెమ్మ చీకట్లో ఒకే ఒక్కడు డ్యూటీ చేయడం అంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకున్నట్లే. ఎప్పుడు ఏ క్రూర జంతువు వస్తుందో తెలియదు. ఈ ప్రాంతంలో అప్పుడప్పుడు పులులు, తోడేళ్లు, అడవి పందులు, గొర్ర గేదెలు తిరిగిన అన్న వాళు ళ్ళ అనేకం. ఏదైనా క్రూర జంతువు దాడి చేస్తే ఆదుకునే నాధుడే లేని పరిస్థితి. ఇది చాలాదన్నట్లు వివిధ రకాల విష సర్పాలు, తేళ్లు, విష కీటకాలు రాత్రి వేళల్లో డ్యూటీలు చేస్తున్న వారిపై దాడి చేయడం, ప్రాణహాని నుంచి తృటిలో తప్పించుకోవడం సర్వసాధారణ మైపోయింది.భయం గుప్పెట్లో డ్యూటీ చేయలేక తమకు తోడుగా సుమారు 10 కుక్కలను తమ సొంత ఖర్చులతో సిబ్బంది పెంచుకొంటున్నారు.

సహజ సిద్ధంగా ఏర్పడిన కొండల నడుమ ఆరు మట్టిగట్లు, 10 భారీ ఎంత గేట్లతో నిర్మించబడిన ఒక స్పిల్ రెగ్యులేటర్ ఉన్నాయి. మొత్తం ఏడు గట్ల నిర్వహణకు సిబ్బంది లేరు. దీంతో ప్రాజెక్టు రక్షణ, పర్యవేక్షణ శూన్యం అనే చెప్పాలి. ఏలేశ్వరం పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో కొండల నడుమ సుమారు 40 సంవత్సరాల క్రితం ఏలేరు జలాశయం నిర్మించబడింది. అప్పటినుండి ఏలేరు రిజర్వాయర్ నిర్వహణకు నియమించబడిన ఉద్యోగస్తులు రిటైర్ కావడంతో ప్రస్తుతం కేవలం ఆరుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారు. వాళ్లు కూడా స్పిల్ వే రెగ్యులేటర్ ఆపరేటింగ్ స్టాఫ్ మాత్రమే. గేట్ల దగ్గర వాచ్ మెన్ లు గా పనిచేసినవారు రిటైర్ కావడంతో ఒకే ఒక్కడు మిగిలాడు. రిజర్వాయర్ రహదారులు తుప్పల, భారీ వృక్షాలతో మూసి వేయబడ్డాయి. ఇక్కడ గేట్ల వద్ద బిక్కుబిక్కుమంటూ భయం గుప్పెట్లో డ్యూటీ చేయవలసిందే. భయంకరమైన పాములు, తేళ్లు, అనేక విష కీటకాలు సంచరిస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ఆపద కలుగుతుందోనని బతుకు జీవుడా అంటూ డ్యూటీ చేసే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో ట్రేడ్ మేన్, వైర్ మేన్, గేట్స్ ఆపరేటర్, ఇద్దరు హెల్పర్లు గేట్ మాన్ చేసే డ్యూటీని అధికారులు బలవంతంగా రుద్దుతున్నారు. వీరికి సంబంధం లేని గేట్మెన్ డ్యూటీ వేసి విధులు నిర్వర్తించేలా అధికారులు హుకుం జారీ చేయడం అన్యాయమే. ఇక మట్టి గట్ల నిర్వహణ విషయానికి వస్తే అసలు సిబ్బందే లేరు. అంటే ప్రాజెక్ట్ పర్యవేక్షణ శూన్యమే. ప్రాజెక్ట్ నిర్వహణకు మాత్రం ఒకే ఒక్క డి.ఈ. ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడు సెలవులో. గత జగన్ ప్రభుత్వం ఏలేరు రిజర్వాయర్ పై చిన్న చూపే చూసింది. ప్రస్తుత రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుంది. రానున్న రోజుల్లో వరదలు వస్తే ప్రభుత్వం చేతులు ఎత్తేయడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితుల్లో పాలను సాగుతుంది. ఏలేరు రిజర్వాయర్ ను నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఉద్యోగులు సెలవు పెట్టారా? డ్యూటీకి డుమ్మా కొట్టారా?!

## దొంగలకు , అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వై ఆర్ పి.







**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 10**: ఏలేరు జలాశయ నిర్వహక ఇంజనీరింగ్ కార్యాలయాల్లో ఒక డివిజన్, రెండు సబ్ డివిజన్లు వై ఆర్ సి కాలనీకి అనుకొని ఉన్నాయి. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం విభాగంగా చెప్పబడే డివిజన్ కార్యాలయం లో విధి నిర్వహణలో అధికారులు గానీ, సిబ్బంది గాని శుక్రవారం డ్యూటీ కి హాజరు కాలేదు. అలాగే సబ్ డివిజన్ 2,3లలో ఇదే పరిస్థితి. డివిజన్ లో అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 7గురు పనిచేస్తున్నారు. కానీ సీనియర్ అసిస్టెంట్ బిజీకే బాలాజీ ఒక్కరు మాత్రమే విధులకు హాజరయ్యారు. అలాగే సబ్ డివిజన్ 2 లో సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీహరి, 3లో జూనియర్ అసిస్టెంట్ ఎన్ ప్రసాద్ మాత్రమే విధుల్లో ఉన్నారు. ఈ విభాగాల్లో ఇద్దరు డి.ఈ.లు, ఒక సీనియర్ అసిస్టెంట్ డ్యూటీలకు రాలేదు. అనగా ఒక్కొక్క ఆఫీస్ కు ఒక్కొక్క ఉద్యోగి మాత్రమే డ్యూటీ కి హాజరవ్వడం గమనార్హం.

మిగిలిన వారి కోసం వివరణ కోరగా వారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. కారణం లీవ్ పెట్టి ఉంటారని, లేదా క్యాంపు పనిపై వెళ్లి ఉంటారని నీళ్లు నములు తున్నారే తప్ప, స్పష్టమైన వివరణ చెప్పలేకపోయారు. ఇది ఒక పర్యాయం కాదు. చాలాసార్లు అధికారులు విధులకు డుమ్మా కొట్టడం వైఆర్సీ ఇంజనీరింగ్ విభాగంలో ఇది సర్వ సాధారణమైపోయింది. కారణం అధికారులు ఎవరూ స్థానికంగా నివాసం ఉండకపోవడంతో, ఒకటి లేదా రెండు రోజులు సెలవులు వస్తే మరో రెండు రోజులు ముందు నుంచి ఆఫీసులకు ఎవరూ రావడంలేదని, విధులకు డుమ్మా కొడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తరచూ విధులకు రాకపోవడం వల్ల ఏలేరు రిజర్వాయర్ దొంగలకు ఇష్టా రాజ్యంగా మారిందని, రాత్రి పగలు తేడా లేకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే సంబంధిత ఉన్నత అధికారులు సమస్యపై దృష్టి సారించి ఏలేరు జలాశయ నిర్వహణ అధికారులు, సిబ్బంది ఎవరి అనుమతి తీసుకొని విధులకు హాజరు కావడం లేదో సంబంధిత ఉన్నతాధికారులు స్పష్టంగా ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ అనాధికారికంగా విధులకు హాజరుకాని వాళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



# ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పై అవగాహన






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10** తూర్పుగోదావరి జిల్లా డి. నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారము స్థానిక గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్ మహిళల రక్షణ గురించి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ అవగాహన సదస్సు లో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ మహిళలు , బాలికలపై జరిగే లైంగిక దాడులపై వారిలో విసృత అవగాహన కల్పించారు. మహిళలకు ఆత్మరక్షణ విధానాలపై , సైబర్ నేరాలు, సోషల్ మీడియా యాప్స్ నష్టాలు, పోక్సో చట్టం , శక్తి యాప్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా, ఏ సమయంలో నైనా శక్తి యాప్ ద్వారా పోలీస్ ల సహాయం కోరవచ్చునని తెలిపారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్కాల్స్, వాట్సాప్, ఫేస్బుక్, చాటింగ్కు దూరంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. తమ వ్యక్తిగత, బ్యాంక్ అకౌంట్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. ఫోన్లలో పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు.

సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్ఫ్రీ నంబర్ ద్వారా గాని, ఆన్లైన్ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలన్నారు.

అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి , యువత చెడు అలవాట్లవైపు ఆకర్షణ పడితే వచ్చే నష్టాలు, కుటుంబీకులు పొందే దుఃఖాలు వివరిస్తూ చెడు అలవాట్లకు విద్యార్దులు దూరంగా ఉండాలన్నారు.విఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ (మహిళా పోలీస్ స్టేషన్) కె. మంగాదేవి దేవి , సబ్ ఇన్స్పెక్టర్ (శక్తి టీం) అమీనా బేగం , జిల్లా సైబర్ ల్యాబ్ సిబ్బంది వై. సురేష్ , సుమారు 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11 కేజీల గంజాయి స్వాధీనం బి ముగ్గురు అరెస్టు

**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 10 :** శుక్రవారం గోకవరం పోలీసులు స్కూటీపై తరలిస్తున్న 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు కోరుకొండ సిఐ సత్యం కిషోర్ తెలిపారు.స్థానిక పోలీసు స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా ఠాణా సెంటర్ వద్ద ముగ్గురు వ్యక్తులు స్కూటీపై ప్రయాణిస్తుండగా అనుమానంతో ఆపి తనిఖీచేసి వారివద్ద నున్న 11 గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.స్కూటీపై గంజాయి తరలిస్తున్న రాజమహేంద్రవరంకు చెందిన చింతల మురారి, సూరి హేమంత్,దూలపల్లినాని అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తెరదించారు.ప్రజలు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాల కారణంగా వారి భవిష్యత్తు నాశనం కావడం చూస్తున్నామని అందుకే యువత వీటికి దూరంగా ఉండాలని సిఐ సత్యం కిషోర్ హెచ్చరించారు.

# తలనొప్పిగా మారుతున్న తమ్ముళ్ల తన్నులాటలు

**అనంతపురం, అక్టోబరు 10, పెన్ పవర్:** ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీ అయినప్పటికీ నాయకుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ధర్మవరం , రాప్తాడు వంటి నియోజకవర్గాల్లో పార్టీ లోపలకే సమస్యలు ఏర్పడుతున్నాయి. అయితే ఇప్పటివరకు వీరి మధ్య అనుకున్నంత పెద్దగా సవాళ్లు కనిపించవు.తాజాగా రాయదుర్గం నియోజకవర్గంలో కాల్వ శ్రీనివాసులు పై పార్టీలోపల విమర్శలు వినిపించాయి. శ్రీనివాసులు సీనియర్ నేత, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్నారు. తన రాజకీయ చరిత్రలో సౌమ్యుడనే పేరు తెచ్చుకున్నాడు, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగాగుర్తింపు పొందారు. తన సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా, అన్ని వర్గాల వారిని కలుపుతూ ముందుకు వెళ్తూ అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.కానీ, ఇటీవల ఆయనపై సొంత పార్టీలో కొన్నివిమర్శలు వచ్చాయి. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పాత ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో అధికారపక్షం లోపలే విభేదాలు పెరుగుతున్నాయి.. ఇది స్థానిక రాజకీయ వాతావరణంలో టిడిపినాయకులకు సవాలు గా మారింది. ఇక ఈ లక్షలు మరీ ఎక్కువ కావడంతో లోకల్ గా కూడా "ఎంతకాలం ఈ గొడవలు?" అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వైసీపీ నాయకులు, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విషయంలో టిడిపి అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు కాస్త తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. రాజకీయంగా కేవలం దూకుడే ఫలితాన్ని ఇవ్వదు. స్థానిక పరిస్థితులు, ప్రజల ఆలోచనలు, సమాజ మార్పులను అర్థంచేసుకుని నాయకులు సరైన వ్యూహాలను రూపొందించుకోవాలి. అలా కాకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.ఇక చంద్రబాబు నాయుడు ఈ సమస్యపైపెద్దగా దృష్టి పెట్టకపోవడం కూడా వార్తల్లో వినిపిస్తోంది. కానీ, స్థానిక రాజకీయ దృష్ట్యా ఇది సరైన పరిణామం కాదని విశ్లేషకులు చెబుతున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలను సమర్థవంతంగాసర్దుమణిగే విధంగా ఆయన ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, స్థానిక స్థాయిలో సమైక్యత సాధించడానికి చర్యలు అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.మొత్తానికి, ఉమ్మడి అనంతపురం జిల్లాలోనినియోజకవర్గాల్లో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు కొనసాగుతున్నప్పటికీ, సవాళ్లను సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నాలు ఇప్పటి వరకు లేకపోవడం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.టిడిపి నాయకులు మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలి అని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

# పవన్ నోట నిరాశజనకంగా మాటలు



**కాకినాడ, అక్టోబరు 10, పెన్ పవర్:** కొద్దీ రోజుల క్రితం ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లోని ఉప్పాడ ప్రాంతంలో మత్స్యకారులు సముద్రపు నీరు ఫ్యాక్టరీల కారణంగా కలుషితం అవుతున్నాయని, చేపలు విషపూరితంగా మారిపోతున్నాయని, దీనిపై స్పష్టమైన విచారణ చేపట్టి, చర్యలు తీసుకోకపోతే మేము అసలు చేపలు పట్టడానికే వెళ్ళమని, పవన్ కళ్యాణ్ వచ్చి మాట్లాడాలి అంటూ పెద్ద ఎత్తున నిరసన తెలిపిన వీడియోలను మనమంతా చూసాము. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ వెంటనే సమీక్ష నిర్వహించి, నేడు కాకినాడ జిల్లాలో పర్యటించి, ఉప్పాడ లో బహిరంగ సభని ఏర్పాటు చేసి అక్కడి మత్స్యకారులతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వాగ్దానాలు ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ మాట ఇచ్చాడంటే, చేసి తీరుతాడు అంతే అంటూ ఈ వీడియోలను చూసిన ప్రతీ ఒక్కరు కామెంట్స్ చేస్తున్నారు.ఆయన మాట్లాడుతూ 'ఈరోజు ఉదయం కాకినాడ కలెక్టర్ గారితో ఈ సమస్య గురించి మాట్లాడాను. దాదాపుగా వంద మంది యువకుల నుండి ఏమి జరుగుతుందో తెలుసుకున్నాను. ఇది ఒక్క


రోజులో తీరిపోయే సమస్య కాదు, కాబట్టి నాకు ఒక మూడు నెలలు సమయం ఇవ్వండి. దీని పరిష్కార మార్గం వెతుకుతాను, ఒక చక్కటి రూట్ మ్యాప్ తో మీ ముందుకొస్తాను, ఈ విషయం పై క్యాబినెట్ లో చర్చించడమే కాదు, అవసరమైతే అసెంబ్లీ లో కూడా చర్చిస్తాను. కాస్త సమయం ఇవ్వండి' అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఉప్పాడ సముద్ర తీరం చుట్టూ రేటెన్షన్ వాల్ కట్టించడానికి కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాకపోతే ఈ వాల్ కోసం 350 కోట్ల రూపాయిలు కేంద్రం నుండి విడుదల అవ్వాలి. ఇప్పటికే రెండు సార్లు దీనిపై చర్చించారు, రేపు మూడవసారి చర్చించబోతున్నారు'.'కేంద్రంఆమోదం అయితే తెలిపింది కానీ, 250 కోట్లు ఇవ్వాలా?, లేకపోతే 350 కోట్లు ఇవ్వాల్సిందేనా అనే విషయం పై మాత్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నేను మన సాధక బాధకాలు మొత్తం చెప్పి, 350 కోట్ల రూపాయిలుఇవ్వాలని రిక్వెస్ట్ చేసాను. అతి త్వరలోనే నిధులు విడుదల కాబోతున్నాయి. నేను మిగిలిన రాజకీయ నాయకులూ లాగా రెండు మూడు రోజుల్లో అయిపోతుందని మిమ్మల్ని మభ్యపెట్టే వ్యక్తిని కాదు. ప్రతీ దానికి ఒకనిర్దిష్టమైన సమయం ఉంటుంది. సమయానుసారం అన్ని పనులు చకచకా జరిగిపోతాయి. అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకుంటాను కానీ, మిమ్మల్ని నిర్లక్ష్యం చేసే ప్రసక్తే లేదు' అంటూ పవన్ కళ్యాణ్చెప్పుకొచ్చాడు. పవన్ వచ్చి మాట ఇవ్వడం తో ఇన్ని రోజులు నిరసన తెలిపిన మత్స్యకారులు ఇప్పుడు శాంతించారు. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఈ పనులు ఎంత వరకు ప్రోగ్రెస్ అవుతాయి అనేది.

# చెట్టుకు ఢీకొట్టిన కారు ఏడుగురికి తీవ్ర గాయాలు

**జగిత్యాల:పెన్ పవర్:** కోరుట్ల, మెట్పల్లి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన కారు చెట్టును ఢీకొన్న ఘటనలో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా వుంది. గురువారంరాత్రి కోరుట్ల పట్టణానికి చెందిన ఏడుగురు యువకులు, కోరుట్ల నుండి మారుతీ నగర్ దాబా దగ్గర చాయ్ తాగడానికి వెళ్లడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది.. క్షతగాత్రులను జగిత్యాల్, కరీంనగర్ ఆసుపత్రి లకుతరలించారు.



# సంక్రాంతి నాటికి డీఎస్సీ...




**విజయవాడ, అక్టోబరు 10, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించినఆయన డీఎస్సీ జనవరిలో నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీ, టెట్ ఉంటాయని పునరుద్ఘాటించారు. ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడిఉన్నామని మంత్రి నారా లోకేష్ మరోసారి ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీకి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలి సూచించారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళికఅమలు చేస్తామన్నారు లోకేష్. 2026 జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకుపంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. మెగా డీఎస్సీ పేరుతో ఇప్పటికే ఈ ఏడాది ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏప్రిల్ 20న 16వేలకుపైగా పోస్టులతో తొలి నోటిఫికేషన్ ఇచ్చింది. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి రోజే డీఎస్సీ నియామక నోటిఫికేషన్విడుదలకు సంబంధించి సంతకం చేశారు. కానీ రిజర్వేషన్ల అంశం ఇతర న్యాయ సమస్యలను పరిష్కరించుకొని ఏప్రిల్‌లో నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్‌లో వచ్చిన నోటిఫికేషన్‌కు జూన్‌లో పరీక్షలు పెట్టారు. నెల రోజులపాటు పరీక్షలు నిర్వహించారు. అక్కడికి నెల రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేసి నియామక ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అమరావతిలో వేడుకగా కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలను కూడా అందజేశారు. ఆ టైంలోనే ఏటా డీఎస్సీ ఉంటుందని నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ వేస్తున్నామని మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అన్నట్టుగానే అందుకు తగ్గ కార్యచరణ చేపట్టాలనిఅధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. మొన్న నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులు, ఇంకా వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీల గుర్తించాల్సి ఉంది. ఈసారి భారీ స్థాయిలో పోస్టులు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.భారీగా పోలీసుల నియామకాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు త్వరలోనే గుడ్‌న్యూస్ అందించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఖాళీలను భర్తి చేసేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లుతెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వు, ఏపీఎస్పీ, సీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో.. ఉన్నఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీసు విభాగంలో ఖాళీల వివరాలకు సంబంధించిన లేఖను ఇప్పటికే డీజీపీ.. ప్రభుత్వానికి పంపించారు. ఆ వివరాలు పరిశీలించిన తర్వాతప్రభుత్వం అనుమతి ఇస్తే.. పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి డీజీపీ కార్యాలయం పంపించిన లేఖలో ఖాళీల వివరాలను ప్రస్తావించింది. ఈ ఏడాదృి ఆగస్టు 31వ తేదీవరకు ఉన్న ఖాళీలని అందులో వెల్లడించారు. దాని ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో.. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్లపోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపింది. ఈ పోస్టుల నియామకాలకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. అయితే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదలయ్యేఅవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయని ప్రభుత్వానికి రాసిన లేఖలో డీజీపీ పేర్కొన్నారు. నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో నేరాలు పాల్పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పటిష్టం చేయాలంటే..పోలీస్ ఫోర్స్ అవసరమని అన్నారు. అందుకోసం ఖాళీలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిరుద్యోగుల గరిష్ఠవయోపరిమితి పెంచింది. న్-యూనిఫాం సర్వీస్‌ల్లో పోస్టులకు.. గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం.. ఇప్పుడు 42 ఏళ్ల వరకు కూడా ఈఉద్యోగాలకు అప్లై

చేసుకోవచ్చు.యూనిఫాం పోస్టులకు రెండేళ్లు వయోపరిమితి పెంచింది. ఈ సడలింపు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు వర్తించనున్నట్లు తెలిపింది. ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థల ద్వారా జరిగేనియామకాలకు ఇది వర్తిస్తుందని సర్కార్ పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి. అందులో ముఖ్యంగా, వయసు కారణంగాఉగ్యోగాలు అనర్హులుగా ఉన్నవారు.. ఈ వయోపరిమితి పెంపుతో మళ్లీ దరఖాస్తు చేసుకో వచ్చు. అలాంటి వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పాలి.

# నవంబర్ నుంచి బంగారం తవ్వకాలు..

**కర్నూలు, అక్టోబరు 10, పెన్ పవర్:**రాయి రాయి అన్నది ఒకనాటికి రత్నమవునురా. బంగారం లాంటి ఈ మాట ఇప్పుడు రాయలసీమలో బంగారం ఉత్పత్తికి బాటలేసింది. ఇన్నాళ్లు నెర్రలు బాసిన నేలలో ఇప్పుడు ఇక కనకధారే. అవును.. కరువుకుకేరాఫ్‌గా నిలిచిన కర్నూలు సీమ ఇప్పుడు ఆత్మనిర్భర్ భారత్‌కు సిరుల సిగ కాబోతోంది. కర్నాటక గోల్డ్ ఫీల్డ్‌ను మించి తుగ్గలి మండలంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్‌లో భారీ మైనింగ్‌కు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్ట మొదటి అతిపెద్ద ప్రవేటు గోల్డ్ మైన్‌గా కర్నూలు రికార్డు క్రియేట్ చేయబోతుంది. తుగ్గలి మండలం బొల్లవానిపల్లి గ్రామంలో గోల్డ్ మైనింగ్ ప్రారంభిస్తున్నట్టు జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ప్రకటించింది. పసిడి ధరలు రికార్డు స్థాయిలో ఆకాశన్నంటుతున్న వేళ డెఫినెట్‌గా ఇది బంగారంలాంటి మాటే. స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు దేశంలో అతిపెద్ద ఫస్ట్ ప్రయివేటు గోల్డ్ మైన్ ఇదే.వానొస్తే కర్నూలు జిల్లాతుగ్గలి, పగిడిరాయి, తుగ్గలి, జొన్నగిరి సహా చుట్టుపక్కల గ్రామాల్లో వజ్రాలవేట జోరుగా సాగేది. అంతేకాదు నెర్రలు బాసిన ఈ నేలలో బంగారు నిక్షేపాలున్నాయని పరిశోధనల్లో తేలింది. అలా తుగ్గలి మండలంబొల్లవానిపల్లి గ్రామం దగ్గర జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. బంగారం, వెండి వంటి ఖనిజాల వెలికితీతలో ఎంతో అనుభవం వున్న త్రివేణి

త్రివేణి ఎర్త్ మూవర్స్, లాయ్‌లాడ్స్ మెటల్ అండ్ ఎనర్జీ లిమిటెడ్, దక్కన్ గోల్డ్ మైన్స్ భాగస్వామ్యంతో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ రాయలసీమలో సువర్ణ శకానికి తెరలేచింది.జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ 70 శాతంతో ప్రధాన వాటాదారులైన త్రివేణి సంస్థ ఎండీ ప్రభాకరన్ %% జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో మైనింగ్ చేపడుతామని ప్రకటించారు. ఏడాదికి 500 కేజీల ఉత్పత్తి లక్ష్యంగా త్వరలో పనులుప్రారంభిస్తామన్నారు. ఏటా టన్ను బంగారం ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్దంచేసినట్టు చెప్పారాయన. భవిష్యత్తులో ఇక్కడ బంగారం ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత కొత్తగా నిర్మించిన ప్లాంట్‌లోట్రయల్ రన్ కొనసాగుతుందన్నారు. భారత్ ఆత్మనిర్భర్ సంకల్పానికి జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ బాసటగా నిలుస్తుందన్నారు. బంగారం ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతగా పరిసర గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికితామ ప్రాజెక్ట్ చేయూతనిస్తుందన్నారు ప్రభాకరన్. భూములిచ్చిన రైతు కుటుంబాలకు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

# బీజేపీలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ

**తిరుపతి, అక్టోబరు 10,పెన్ పవర్:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కుటుంబం గుడ్ బై చెబుతుందా? కమలం గూటికి చేరుతుందా? బిజెపిలో చేరాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయిందా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు దీని పైనే చర్చ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబం ఇప్పుడు కేసుల్లో చిక్కుకుంది. వాటి నుంచి బయటపడాలంటే అధికార పార్టీలోకి వెళ్లడం ఒక్కటే మార్గం. ఆపై సొంత పార్టీ అధినేత నుంచి ఆశించిన స్థాయిలోసహకారం లభించకపోవడంతో.. ఆ కుటుంబం బిజెపిలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఇంతకీ ఆ ఫ్యామిలీ ఏదంటే పెద్దిరెడ్డి. ఇటీవల పెద్దిరెడ్డి మిథున్

రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చారు. అయితే అదే మిథున్ రెడ్డిని ఇప్పుడు కేంద్రం ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పంపిస్తుండడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.కూటమి( అధికారంలోకి వచ్చి 15 నెలలుఅవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో దూకుడుగా వ్యవహరించిన నేతలకు కేసుల ఇబ్బందులు తప్పడం లేదు. చివరకు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను చేసిన వారిని సైతం విడిచిపెట్టలేదు. ఈపరిస్థితుల్లో రాయలసీమను తన ఆధీనంలో ఉంచుకొని పాలించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆయనపై రకరకాల కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు మద్యం కుంభకోణం కేసులోపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు.. మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. రెండు నెలల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఇటీవల ఆయనకు బెయిల్ లభించింది.అయితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిజైల్లో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి కనీసం పరామర్శించలేదు. బెయిల్ పై బయటకు వచ్చిన మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ఇష్టపడలేదు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన





తొలినాళ్లలో వైసిపిఓటమిపై పోస్టుమార్టం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది కానీ.. పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నదానిపై జగన్మోహన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆసమయంలోనే టిడిపి తో పెద్దిరెడ్డి కుమ్మక్కయ్యారా? అన్న అనుమానాలు కూడా బయటపడ్డాయి. అటు తరువాత ఆ వివాదం ముగిసింది. అయితే అసెంబ్లీకి వైసిపి ఎమ్మెల్యేల హాజరు విషయంలో పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి లీడ్ తీసుకోవాలని జగన్ సూచించారు. అందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒప్పుకోలేదు. అప్పటినుంచి జగన్లో అనుమానాలు మరింత పెరిగాయి అన్న ప్రచారం సాగుతోంది.ఐక్యరాజ్యసమితి సమావేశాలకుబిజెపి ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులను ఎంపిక చేశారు. అయితే ఏపీ నుంచి ఆ బృందంలో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కూడా ఉన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం నుంచిఅభ్యంతరాలు వచ్చినా బిజెపి పెద్దలు మాత్రం మిథున్ రెడ్డిని ఎంపిక చేశారు. దీంతో పెద్దిరెడ్డి కుటుంబం బిజెపికి దగ్గర అయిందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో పెద్దిరెడ్డి వైసీపీకి గుడ్ బైచెప్పరని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తుంటే మాత్రం పెద్దిరెడ్డి కుటుంబం కమలం గూటికి వెళ్లడం ఖాయం అని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడా

# ఐపీఎల్ మినీ వేలానికి డేట్ ఫిక్స్.. ఈసారి ఇండియాలోనే!

## డిసెంబర్ 14న ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలం
## రెండేళ్ల విరామం తర్వాత మళ్లీ భారత్‌లోనే నిర్వహణ
## వేలం వేదిక రేసులో ముంబై, బెంగళూరు నగరాలు
## నవంబర్ 15లోగా రిటెన్షన్ ఆటగాళ్ల జాబితా ఇవ్వాలి
## అశ్విన్ రిటైర్మెంట్‌తో చెన్నై పర్సు బలోపేతం
## కెప్టెన్ సంజూ శాంసన్‌పై రాజస్థాన్ కీలక నిర్ణయం?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మినీ వేలానికి రంగం సిద్ధమవుతోంది. 19వ ఎడిషన్ కోసం ఆటగాళ్ల వేలం ప్రక్రియ డిసెంబర్ 14న జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అవసరమైతే డిసెంబర్ 13న కూడా నిర్వహించేందుకు వీలుగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వర్గాలు ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించినట్లు వార్తలు వస్తున్నాయి.

గత రెండు సీజన్లుగా విదేశాల్లో జరుగుతున్న వేలంపాట, ఈసారి మళ్లీ స్వదేశానికి తిరిగి రానుంది. గతంలో దుబాయ్, జెడ్డాలలో వేలం నిర్వహించగా, ఈసారి భారత్‌లోనే జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు. వేలానికి ఆతిథ్యం ఇచ్చే నగరాల జాబితాలో ముంబై, బెంగళూరు ముందువరుసలో ఉన్నాయి. ఆటగాళ్ల రిటెన్షన్‌కు సంబంధించి ఫ్రాంచైజీలు తమ తుది జాబితాను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది.

గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌ను వదులుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రజత్ పాటిదార్ కెప్టెన్సీలో తొలిసారి టైటిల్‌ను ముద్దాడింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ, తమ జట్టును మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ వేలంపై దృష్టి సారించనుంది.మరోవైపు, గత సీజన్‌లో పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ఈ వేలం కీలకంగా మారింది. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంతో చెన్నై పర్సులో భారీగా డబ్బు చేరనుంది. దీంతో కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు సీఎస్‌కేకు మంచి అవకాశం లభించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ తమ కెప్టెన్ సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా మరో జట్టుకు పంపే ఆలోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ జట్టు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# చరిత్ర సృష్టించిన జైశ్వాల్.. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే రెండో ప్లేయర్‌గా అరుదైన ఘనత




**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ వేదికగా వెస్టిండీస్?తో జరుగుతోన్న రెండో టెస్టులో భారీ సెంచరీ (173)తో కదం తొక్కిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైశ్వాల్ అరుదైన ఘనత సాధించాడు. అతిచిన్న వయస్సు (23 ఏళ్లు)లోనే టెస్ట్ ఫార్మాట్?లో అత్యధిక (5) సార్లు 150 ప్లస్ స్కోర్లు సాధించిన రెండో ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. జైశ్వాల్ 23 ఏళ్ల వయసులో 5 సార్లు 150 ప్లస్ స్కోర్ చేశాడు. జైశ్వాల్ కంటే ముందు ఈ రికార్డ్ ఆసీస్ దిగ్గజం సర్ బ్రాడ్ మాన్ పేరిట ఉంది. బ్రాడ్ మాన్ 23 ఏళ్ల వయసులో 8 సార్లు 150 ప్లస్ స్కోర్ చేసి ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈయన తర్వాత 5 సార్లు 150 స్కోర్ చేసి జైశ్వాల్ రెండో స్థానంలో ఉన్నాడు. తద్వారా148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో డాన్ బ్రాడ్‌మాన్ మాత్రమే సాధించిన ఘనతను యశస్వి జైస్వాల్ సాధించడం ద్వారా పుస్తకాలలో తన పేరును లిఖించుకున్నాడు. కాగా, టీమిండియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్?లో యశస్వి జైశ్వాల్ సెంచరీతో అదరగొట్టాడు. 253 బంతుల్లో 173 పరుగులు చేసి ద్విశతకానికి చేరువలో ఉన్నాడు. 22 ఫోర్లతో విండీస్ బౌలర్లపై జైశ్వాల్ విరుచుకుపడ్డాడు. జైశ్వాల్ టెస్ట్ క్రికెట్ కెరీర్?లో ఇది ఏడో సెంచరీ కావడం విశేషం. ఇందులో 5 సెంచరీలు 150 ప్లస్ స్కోర్ కావడం మరో హైలైట్. ఇక.. జైశ్వాల్ చెలరేగడంతో వెస్టిండీస్ తో జరుగుతోన్న రెండో టెస్టుల్లో టీమిండియా భారీ స్కోర్ దిశగా దూసుకుపోతుంది. తొ లి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 318 పరుగుల భారీ స్కోర్ చేసింది టీమిండియా. ప్రస్తుతం క్రీజులో యశస్వీ జైశ్వాల్ (173), కెప్టెన్ శుభమన్ గిల్ (20) ఉన్నారు. చేతిలో మరో 8 వికెట్లు ఉండటంతో ఫస్ట్ ఇన్సింగ్స్?లో టీమిండియా భారీ స్కోర్ చేసేలా కనిపిస్తోంది.

23 ఏళ్ల వయసులో అత్యధికంగా 150ం నాక్‌లు చేసిన ఆటగాళ్ళు

డాన్ బ్రాడ్‌మాన్ 8 సార్లు

యశస్వి జైస్వాల్ 5 సార్లు

జావేద్ మియానంద్ 4 సార్లు. గ్రేమ్ స్మిత్ 4 సార్లు

సచిన్ టెండూల్కర్ 4 సార్లు

# కాస్ట్లీ కారు కొన్న అభిషేక్ శర్మ.. ధర ఎంతో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ 2025 హీరో, టీమిండియా యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ కారు కొన్నాడు. కారు అంటే మామూలు కారు కాదు వెరీ కాస్ట్లీ కారు. ఫెరారీ స్పోర్ట్స్ కారు కొనుగోలు చేశాడు అభిషేక్. ఈ విషయాన్ని అతడే స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొత్త కారు మూడు ఫొటోలను పోస్ట్ చేసి దానికి '%ఎ%12' అని క్యాప్షన్ ఇచ్చాడు.

ఇది చూసిన నెటిజన్లు అభిషేక్?కు కంగ్రాట్స్ చెబుతున్నారు. కాస్ట్లీ కారులో అభిషేక్ కాస్ట్లీ లుక్ అదిరిపోయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు ఏమో అభిషేక్ కొన్న కారు వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ కారు ధర ఎంత..? మోడల్ ఏంటి..? కలర్ ఏంటి..? అనే విషయాలు ఆరా తీస్తున్నారు. అయితే.. అభిషేక్ కొన్న కారు ఫెరారీ %ఎ%12 మోడల్. కారు కలర్ బ్లాక్. ఈ కారు ధర దాదాపు రూ.5.2 కోట్లు.కాగా, 2025 ఆసియా కప్ విజేతగా టీమిండియా నిలిచిన విషయం తెలిసిందే. భారత్ ఆసియా కప్ గెలవడంలో ఓపెనర్ అభిషేక్ శర్మదే కీలక పాత్ర. టోర్నీ మొత్తం అద్భుతంగా ఆడి ఇండియాను విజేతగా నిలిపాడు. ఏడు ఇన్నింగ్స్‌లలో 44.86 సగటు, 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగుల చేసి టోర్నీ టాప్ స్కోరర్?గా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ దక్కించుకున్నాడు. ఆసియా కప్?లో అభిషేక్ బ్యాట్?తో పరుగుల వరద పారించడంతో సెప్టెంబర్ మంత్ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు.

# సమ్మర్ లో పవన్, చరణ్, చిరు.. 1000 కోట్లు?







టాలీవుడ్ మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వారిలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రీసెంట్ గా ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మిగతా ఆడియన్స్ కు కంప్లీట్ గా సాటిస్ఫై చేయలేకపోయినా.. ఫ్యాన్స్ కు మాత్రం సినిమా ఓ రేంజ్ లో నచ్చేసింది .సింపుల్ గా చెప్పాలంటే పండుగ చేసుకున్నారు. అయితే పవన్ చేతిలో ఉన్న మరో సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. పవన్ చిత్రీకరణ పార్ట్ కంప్లీట్ అవ్వగా.. 2026 సమ్మర్ లో రిలీజ్ కానుంది.అయితే పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ తో రానుండగా.. మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. విశ్వంభర, పెద్ది సినిమాలతో సందడి చేయనున్నారు విశ్వంభర మూవీ సమ్మర్ లో రిలీజ్ అవ్వనుందని ఇటీవల చిరు ప్రకటించగా.. చరణ్ పెద్ది సినిమా మార్చి 27వ తేదీన గ్రాండ్ గా విడుదల కానున్నట్లు ఆ మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు.అలా పవన్, చిరు, చరణ్.. ముగ్గురూ కూడా సమ్మర్ లో సందడి చేయనున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీకి రూ.150 కోట్ల బిజినెస్ జరిగే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. సినిమా టాక్ బాగుంటే ఇంకా హైప్ క్రియేట్ అయితే కలెక్షన్స్ లెక్క రూ.200 కోట్లకు చేరవచ్చని అంటున్నారు. విశ్వంభర కూడా అదే రేంజ్ టార్గెట్ తో ఉందని తెలుస్తోంది.అదే సమయంలో పెద్ది మూవీకి రూ.350 కోట్లకు పైగా బిజినెస్ జరగనున్నట్లు సమాచారం. కానీ ఆ మూవీ మేకర్స్ మాత్రం బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను 600 కోట్లకు పైనే పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది. ఏదేమైనా మూడు సినిమాలు కలిపి భారీగా బిజినెస్ చేయనున్నాయి.. ముగ్గురు మెగా హీరోలు కలిసి సమ్మర్ లో రూ.1000 కోట్ల బిజినెస్ చేయనున్నారన్నమాట. ఇప్పటికే మూడు చిత్రాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. పవన్, చిరు, చరణ్ భారీ హిట్స్ అందుకుంటారని ఆశిస్తున్నారు. కాబట్టి మౌత్ టాక్ పాజిటివ్ గా ఉంటే తిరుగులేదు. బిజినెస్ కు మించిన వసూళ్లను కలెక్ట్ చేయడం మాత్రం పక్కా.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com